11 సంవత్సరాల సేవ, సత్పరిపాలన, పేదల సంక్షేమం

కేంద్ర రైల్వే, సమాచార & ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి



ప్రత్యేక వ్యాసం


పేజీలు 6-9

సంపుటి 6, సంచిక 01

జూలై 1 - 15, 2025

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



## ఆర్థిక రంగం ఒక భారీ కదలిక

4.19 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో జపాన్‌ను పక్కకు నెట్టి భారత్ నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఒక కొత్త చరిత్ర సృష్టించింది.

ప్రపంచ జనాభా దినోత్సవం – 11 జూలై

జనగణన 2027

# 16 సంవత్సరాల విరామం తర్వాత మేం భారతీయులం దేశవ్యాప్త జనగణనలో భాగం కాబోతున్నాం

ఐక్యరాజ్య సమితి 1989 సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచం అంతటా జూలై 11వ తేదీన ఈ ప్రత్యేక దినోత్సవం నిర్వహిస్తోంది. ప్రపంచంలోని మొత్తం జనాభాలో ఐదింట ఒక వంతు భారత్‌లోనే నివసిస్తున్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ రాజకీయ వ్యవహారాల కమిటీ రాబోయే జనగణనలో కులాల వారీ జనాభా లెక్కల సేకరణ కూడా నిర్వహించాలని నిర్ణయించింది. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలను ఈ నిర్ణయం సాధికారం చేయడంతో పాటు సమ్మిళితత్వానికి కూడా దోహదపడుతుంది.



### సెన్సస్ 2021

రెండు దశల్లో జనగణన నిర్వహించాలని ప్రతిపాదించారు. కాని కోవిడ్-19 మహమ్మారి ప్రపంచంపై విరుచుకుపడిన నేపథ్యంలో ఈ కార్యక్రమం వాయిదా వేశారు.





### సెన్సస్ - 2027

- రెండు దశల్లో నిర్వహిస్తారు.
- లదాఖ్, కేంద్ర పాలిత ప్రాంతం జమ్ము-కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో దట్టంగా మంచు ఆవరించి ఉండి రాకపోకలకు అనువుగా ఉండని ప్రాంతాలకు రిఫరెన్స్ తేదీ 2026 అక్టోబరు 1.
- దేశంలోని మిగతా అన్ని ప్రాంతాలకు రిఫరెన్స్ తేదీ 2027 మార్చి 1.

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 1 | జూలై 1-15, 2025



సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

కన్సల్టింగ్ ఎడిటర్
విభోర్ శర్మ

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

చీఫ్ డిజైనర్
శ్యామ్ తివారీ

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...



## ఆర్థిక వ్యవస్థ
### అమృత యాత్ర

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన 67 సంవత్సరాల నాటికి అంటే 2014 వరకు భారత జిడిపి కేవలం 2.04 లక్షల కోట్ల డాలర్లకు మాత్రమే చేరగలిగింది. దేశ ఆర్థిక వ్యవస్థ స్వస్థతను బలోపేతం చేయడంతో పాటు బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన పునాదులు నిర్మించడం కోసం పలు సంస్కరణలు చేపట్టవలసిన అవసరం ఏర్పడింది... |14-27



### కొత్త శిఖరాలను చేరిన జమ్మూకాశ్మీర్ మౌలిక సదుపాయాలు

ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌ను, ప్రపంచంలోనే అతి పొడవైన చీనాబ్ రైలు వంతెనను, కేబుల్ ఆధారంగా నిలిచే దేశంలోని తొలి వంతెనను, అంజి ఖాడ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. నానాటికీ కొత్త కాంతులీనుతున్న భారత మౌలిక వసతుల చరిత్రలో అద్భుతాలుగా ఇవి నిలిచిపోతాయి. | 28-31


సంక్షిప్త సమాచారం | 4-5

11 సంవత్సరాల సమ్మిళిత వృద్ధి
కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రత్యేక వ్యాసం |6-9

వ్యక్తిత్వం - చంద్రశేఖర్
రాజకీయాల్లో యంగ్ టర్క్ |10

భారతదేశ స్వరాన్ని ప్రపంచానికి వినిపించిన అఖిలపక్ష ప్రతినిధి వర్గం
ప్రతినిధివర్గ సభ్యులను కలిసిన పిఎం మోదీ |11-13

కౌశల్ భారత్ మిషన్
నైపుణ్యాభివృద్ధి – ఉజ్వల భవితకు ప్రణాళిక |32-34

కేంద్ర కేబినెట్ నిర్ణయాలు
రెండు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం, మెరుగైన అనుసంధానం, తగ్గనున్న దూరం |35

ఐసీడీఆర్ఐ 2025
... విపత్తులను ఐక్యంగా ఎదుర్కొందాం |36-37

మధుబని కళాకారులకు రాష్ట్రపతి భవన్ ఆతిథ్యం
కళాకారులను కలిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము |40


అంతర్జాతీయ వాయురవాణా సదస్సు

### ప్రాంతీయ రవాణా నుంచి ప్రపంచస్థాయికి...
### విమానయానరంగంలో భారత విశేష పురోగతి



భారతదేశంలో పెట్టుబడులకు పెద్ద అవకాశం ఉన్నదంటూ అంతర్జాతీయ వాయు రవాణా సంఘం సమావేశం, ప్రపంచ వాయు రవాణా సదస్సుకు హాజరైన ప్రపంచంలోని ప్రధాన విమానయాన కంపెనీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశం | 38-39


**Published & Printed By:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau Of Communication.
**Printed At:** Kaveri Print Process Pvt. Ltd. A-104, Sec-65, Noida-201301 U.P.
**Communication Address:** Room No–316, National Media Centre, Raisina Road, New Delhi-110001.
**e-mail:** response-nis@pib.gov.in, **RNI No.:** DELTEL/2020/78829

# సంపాదకీయం....

## ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా
## పరివర్తన చెందే బాటలో భారత్

*నమస్కారం,*

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఆరు దశాబ్దాలు పూర్తయ్యే సమయానికి భారత్ ప్రపంచంలో 11వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. కాని గత 11 సంవత్సరాల్లో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణల కారణంగా ఇప్పుడది ప్రపంచంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నివేదిక ప్రకారం గత దశాబ్ది కాలంలో భారత్ ప్రపంచంలో జీడీపీ రెండింతలు పెరిగిన ఏకైక ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలవడమే కాదు...ఆ ప్రభావంతో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి విముక్తులై ఒక కొత్త మధ్యతరగతిగా ఆవిర్భవించారు. ఈ నవ్య-మధ్యతరగతి ప్రజలు తాము అందిస్తున్న వాటాతో ఆర్థిక వ్యవస్థలో వేగం పెరిగేందుకు దోహదపడుతున్నారు. దూరదృష్టితో కూడిన ఆర్థిక విధానాల మద్దతు, 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఆవిర్భవించాలన్న సంకల్ప శక్తితో జాతి అమృత కాల ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

ప్రపంచం భారత్‌పై భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇది నిర్భీతిగా, వేగంగా కదులుతున్న భారతదేశ శకమని ఇప్పుడు ప్రపంచం గుర్తించింది.

భారతదేశ విజయాలు ప్రపంచం యావత్తులో కొత్త ఆశలు రేపాయి. గత దశాబ్ది కాలంలో భారత్ ప్రపంచంలో 11వ పెద్ద ఆర్థిక వ్యవస్థ స్థానం నుంచి ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఇప్పుడు జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ఇటీవలే ఐఎంఎఫ్ ప్రకటించింది. మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించే బాటలో వేగంగా పురోగమిస్తోంది. ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన ఈ భారీ కదలిక, ఒక జాతి-ఒకే పన్ను వ్యవస్థ -జిఎస్‌టి 8వ వార్షికోత్సవం ఈ సంచికలో ముఖపత్ర కథనంగా వస్తున్నాయి.

మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతిని పురస్కరించుకుని వ్యక్తిత్వ విభాగంలో ఆయన జీవిత విశేషాలు చదవండి. ఇవి కాకుండా కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, జమ్ము-కశ్మీర్‌లో రైల్ కనెక్టివిటీ, పహల్గాం ఉగ్రవాద దాడుల అనంతరం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌పై భారతదేశ వైఖరి ప్రపంచానికి తెలియచేయడం కోసం ప్రత్యేకంగా నియమితులై, విదేశాలకు వెళ్లిన అఖిల పక్ష ప్రతినిధి వర్గం తిరిగి వచ్చిన సందర్భంగా వారితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశం వివరాలు కూడా ఈ సంచికలో ఉన్నాయి.

జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కవర్ పేజీ లోపలి భాగంలో ప్రచురించిన ప్రత్యేక కథనం, వెనుక కవర్ పేజీపై డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే వైద్యుల దినోత్సవ ప్రత్యేక కథనం ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

*మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.*

(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






## న్యూ ఇండియా సమాచార్ పత్రిక టీమ్ అంతటికీ హృదయపూర్వక ధన్యవాదాలు

న్యూ ఇండియా సమాచార్ గుజరాతీ ప్రతిని నేను అందుకున్నాను. కరెంట్ అఫైర్స్, విదేశాంగ విధానం, వ్యక్తిత్వాలు, ఇతర కార్యక్రమాల గురించిన సమాచారం అంతా ఈ పత్రికలో చదివే అవకాశం నాకు వచ్చింది. ఈ పత్రిక టీమ్ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ పత్రికలో నేను ఇష్టపడుతున్న అంశాలకు సంబంధించిన వాస్తవ కథనాలతో కూడిన వ్యాసాలన్నింటినీ సేకరించాలని నిర్ణయించాను.

**అమరభాయ్ హర్సెంగా భాయి పటేల్**
tramarpatel@gmail.com

## న్యూ ఇండియా సమాచార్‌లో పథకాలకు సంబంధించి సవివరమైన సమాచారం

సుమారు ఏడాది కాలంగా న్యూ ఇండియా సమాచార్ పక్షపత్రిక క్రమం తప్పకుండా చదువుతున్నాను. ఈ పత్రికలో ప్రచురిస్తున్న వ్యాసాలు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు అమలుపరుస్తున్న పథకాలకు సంబంధించి సవివరమైన సమాచారం అందిస్తున్నాయి. ఈ పత్రిక నాకు కొత్త పథకాలను పరిచయం చేసింది. వాటికి సంబంధించిన సమాచారం అందించింది. పత్రికలోని భాష కూడా సరళంగా ఉంది.

kumar.diwakar16@gmail.com

## జ్ఞానాన్ని పెంచే పత్రిక న్యూ ఇండియా సమాచార్

నాకు న్యూ ఇండియా సమాచార్ 2025 ఏప్రిల్ సంచిక మరాఠీ భాషలో చదివే అవకాశం వచ్చింది. ఈ పత్రిక చక్కని సమాచారంతో కూడిన వాస్తవికత ఆధారిత వ్యాసాలు ప్రజలకు అందిస్తోంది. ప్రభుత్వ విధానాలు, పథకాల గురించిన సమాచారం సైతం అందిస్తోంది. చక్కని సమాచారంతో కూడిన వ్యాసాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు.

**ఎస్.పి. ఠాకూర్**
spthakurfamily@gmail.com

## వాస్తవిక సమాచారం అందించే పత్రిక న్యూ ఇండియా సమాచార్

న్యూ ఇండియా సమాచార్ కన్నడ ప్రతిని నేను ఇటీవల అందుకున్నాను. పత్రికలోని వ్యాసాలు చదివాను. ఇది చక్కని పత్రిక. వాస్తవిక సమాచారంతో ఆసక్తికరంగా ఉంది.

**వసంత్ కుమార్ పేర్ల**
vasanthkumarperla@gmail.com

## ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు అందిస్తోంది

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదువుతున్నాను. చక్కని సమాచారంతో కూడిన పత్రిక ఇది. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై చక్కని సమాచారం అందిస్తోంది. నా వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానానికి, నైపుణ్యాభివృద్ధికి కూడా ఇది సహాయపడుతోంది. ఈ పత్రిక చదవడం, దాని ద్వారా నేర్చుకోవడం రెండూ నేను ఇష్టపడుతున్నాను.

mr.devkant@gmail.com

**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్-316, నేషనల్ మీడియా సెంటర్, రైసినా రోడ్, న్యూఢిల్లీ - 110001**
**e-Mail: response-nis@pib.gov.in**

*ప్రతి శనివారం–ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి 3:15 వరకు ఆల్ ఇండియా రేడియో FM గోల్డ్‌లో న్యూ ఇండియా సమాచార్ వినడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి.*

సంక్షిప్త సమాచారం

## రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ సరళం: ఏజెంట్లపై ఆంక్షలు




తత్కాల్ టికెట్లు అసలు ప్రయాణికులకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అందుబాటులో ఉంచడం లక్ష్యంగా రైల్వే మంత్రిత్వ శాఖ తత్కాల్ టికెట్ బుకింగ్ వ్యవస్థలో ప్రధానమైన మార్పులు చేసింది. జూలై 1వ తేదీ నుంచి ఆధార్ నమోదిత యూజర్లు మాత్రమే భారత రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటిసి) వెబ్‌సైట్, యాప్‌పై తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రయాణికుల కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్ సిస్టమ్ (పిఆర్ఎస్) కౌంటర్లు, అధీకృత ఏజెంట్ల ద్వారా తత్కాల్ బుకింగ్ చేసుకోవాలన్నా యూజర్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఒటిపిని ధ్రువీకరించాల్సివస్తుంది. ఇది జూలై 15 నుంచి అమలవుతుంది. అంతే కాదు...తత్కాల్ టికెట్ల బల్క్ బుకింగ్‌లను నిరోధించడం లక్ష్యంగా మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నారు. బుకింగ్ విండో తెరిచిన తొలి 30 నిముషాల సమయంలో అధీకృత టికెటింగ్ ఏజెంట్లు టికెట్లు బుక్ చేయడాన్ని నిషేధించారు. ఈ ఆంక్షలన్నీ ఎసి క్లాస్ టికెట్లకైతే ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల మధ్య, నాన్ ఎసి క్లాస్ టికెట్లకైతే ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్యన అమలులో ఉంటాయి. ఈ మార్పులను పరిగణనలోకి తీసుకుని ఐఆర్‌సిటిసి యూజర్లందరూ తమ ప్రొఫైల్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయాలని రైల్వే శాఖ కోరింది.

## విద్యుత్ బస్సులతో ఢిల్లీ స్వచ్ఛం, హరితం

దేశ రాజధాని ఢిల్లీ నగరాన్ని స్వచ్ఛంగా, హరితంగా ఉంచేందుకు ఢిల్లీ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నిరంతర చర్యలు తీసుకుంటోంది. యమునా నదిని శుభ్రంగా ఉంచేందుకు నిబంధనలు, షరతులు కచ్చితంగా పాటించేలా పరిశ్రమలకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు రవాణా వ్యవస్థలో హరిత ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం వరకు అన్ని విభాగాల్లోనూ కాలుష్య నివారణకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ చర్యల్లో భాగంగానే ఢిల్లీ దీర్ఘకాలిక అభివృద్ధిని, హరిత పట్టణ రవాణాను ప్రోత్సహించడం లక్ష్యంగా ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రజల ప్రయాణాల కోసం ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సులకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పుడు ఢిల్లీ రోడ్లపై మరో 200 విద్యుత్ బస్సులు నడవనున్నాయి. గత ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆరావళిలో భాగం అయిన "ఢిల్లీ రిడ్జ్" వద్ద ఉన్న బుద్ధ జయంతి పార్కు నుంచి ప్రధానమంత్రి మోదీ "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం ప్రారంభించారు.



## జలాంతర్గాముల వ్యతిరేక పోరాటం జరిపే తొలి షాలో వాటర్ నౌక "ఆర్నాల" ప్రారంభం



దేశానికి చెందిన జలాంతర్గాముల వ్యతిరేక తొలి షాలో వాటర్ పోరాట నౌక "ఆర్నాల"ను విశాఖపట్టణంలో జూన్ 18న నౌకాదళంలో ప్రవేశపెట్టారు. సాగర జలాల నుంచి ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కొంటూ భారతదేశాన్ని కాపాడడం దీని లక్ష్యం. నౌకాదళానికి చెందిన 1490 టన్నుల బరువు, 77.6 మీటర్ల పొడవు గల ఈ యుద్ధ నౌక డీజిల్ ఇంజన్-వాటర్ జెట్ సంయుక్త విద్యుత్ కాంబినేషన్‌లో నడుస్తుంది. ఈ నౌకను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మించారు. 80 శాతం దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ "ఆర్నాల" రక్షణ తయారీలో ఆత్మనిర్భర్ భారత్ విజయానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది. 55 పైగా మైక్రో, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఈ ప్రాజెక్టులో పాలు పంచుకున్నాయి. దీని వల్ల దేశీయ పరిశ్రమ ఉత్తేజితం కావడంతో పాటు సంబంధిత ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఉత్తేజం ఏర్పడుతుంది. ఇది భారత నౌకాదళ సామర్థ్యాలను పెంచడంతో పాటు కోస్తా భద్రతను పటిష్ఠం చేస్తుంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మక ప్రాధాన్యత గల స్వయం-సమృద్ధ సాగర శక్తిగా భారత్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది.

## ప్రకృతి వ్యవసాయం ఆచరిస్తున్న 18 లక్షల మందికి పైగా రైతన్నలు

దేశంలో ఏడున్నర లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని “వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్” ముగింపు కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈ ప్రచారోద్యమం సందర్భంగా 16 వేల శాస్త్రవేత్తలు భాగంగా గల 2170 బృందాలు గ్రామగ్రామానికి వెళ్లి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పరిశోధనలకు చెందిన కచ్చితమైన సమాచారాన్ని తెలియచేశారు. ఆయా ప్రాంతాల వాతావరణ పరిస్థితులు, అక్కడి వ్యవసాయ క్షేత్రాల అవసరాలు పరిగణనలోకి తీసుకుని రూపొందించిన శాస్త్రీయ సమాచారాన్ని వారికి అందచేశారు. ఎరువులు, కీటక నాశనుల సమతూకమైన వినియోగంపై రైతులకు తెలియచేశారు. దేశంలో 18 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు రావడమే ఈ కార్యక్రమం సాధించిన అతి పెద్ద విజయం. ఈ ప్రచారోద్యమం సందర్భంగా 1.12 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష సమాచారం అందచేశారు. 55 వేలకు పైగా ప్రదేశాల్లో గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు.






## దశాబ్ది కాలంలో మూడున్నర రెట్లు పెరిగిన సామాజిక భద్రతా కవరేజి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ విజన్‌కు అనుగుణంగా సామాజిక భద్రతా కవరేజిలో భారత్ కీలకమైన మైలురాయిని చేరింది. ప్రపంచంలో అత్యంత విశిష్టమైన విస్తరణల్లో ఇదొకటిగా నిలుస్తుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) తాజా గణాంకాల ప్రకారం భారతదేశంలో సామాజిక భద్రతా కవరేజి 2015 సంవత్సరంలో 19 శాతం ఉండగా 2025 నాటికి 64.3 శాతానికి చేరింది. అంటే గత దశాబ్ది కాలంలో ఈ కవరేజి అసాధారణంగా 45 శాతం వృద్ధిని నమోదు చేసింది. ప్రధానమంత్రి మోదీ ఈ వృద్ధిని ప్రశంసిస్తూ ప్రజా సంక్షేమం పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమే ఈ వృద్ధి అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గరిష్ఠ సంఖ్యలో ప్రజలకు చేరుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదలు, కార్మిక వర్గం సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ విధానాలను ఐఎల్ఓ డైరెక్టర్ జనరల్ ప్రశంసించారు. 94 కోట్ల మంది ప్రజలు ఏదో ఒక సామాజిక భద్రతా కార్యక్రమంలో లబ్ధిదారులుగా ఉన్నారని పేర్కొన్నారు. లబ్ధిదారుల సంఖ్యాపరంగా కూడా ప్రస్తుతం భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో నిలిచింది.



## దిగుమతి చేసుకునే ముడి వంటనూనెలపై బేసిక్ కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు

ముడి వంటనూనెలు – సన్ ఫ్లవర్, సోయాబీన్, పామాయిల్‌పై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గించింది. వంటనూనెల ధరల పెరుగుదలకు పరిష్కారం సాధించడమే దీని లక్ష్యం. ఈ కస్టమ్స్ సుంకం తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు అందించాలని వంటనూనెల ఉత్పత్తిదారుల సంఘాలకు, ఆ పరిశ్రమతో అనుసంధానమైన వారికి ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వంటనూనెలు చౌక ధరలకు ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా ద్రవ్యోల్బణం సైతం తగ్గుతుంది. దేశీయ చమురుశుద్ధిని కూడా ఈ చర్య ప్రోత్సహిస్తుంది. ●

# 11 సంవత్సరాల సమ్మిళిత వృద్ధి



అశ్వినీ వైష్ణవ్
కేంద్ర రైల్వే;
ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సమాచార, ప్రసారాల శాఖ మంత్రి

**కోట్లాది మంది ప్రజల జీవితాలు మెరుగుపరచడమే మన అభివృద్ధి నమూనాలో అతి పెద్ద బలం.**

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాల అధికార కాలాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రచించిన వ్యాసాన్ని ప్రచురించాం. 11 సంవత్సరాల సమ్మిళిత వృద్ధి, జాతీయ సాధికారతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఒక వ్యాసం అందించడంపై ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌పై స్పందిస్తూ "11 సంవత్సరాల సమ్మిళిత వృద్ధిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాసిన ఈ వ్యాసం కోట్లాది మంది ప్రజలకు బహుళ రీతుల్లో ప్రయోజనం కల్పించిన తీరును ప్రతిబింబించింది. ప్రధానంగా విశ్వాసాన్ని పాదుగొల్పింది. జాతిని సాధికారం చేస్తూ అభ్యున్నతి పథంలో నడిపి పురోగమింపచేసే విశ్వాసం అది. లోతైన సమాచారం అందించే వ్యాసం అది" అని వ్యాఖ్యానించారు. కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సమాచార, ప్రసారాల శాఖ మంత్రి రాసిన ఈ వ్యాసం 11 సంవత్సరాల సమ్మిళిత వృద్ధితో ఏర్పడిన పరివర్తిత ప్రభావాన్ని సవివరంగా తెలియచేసింది. జాతిని సాధికారం చేస్తూ అద్భుత రీతుల్లో ముందుకు నడిపిన ప్రయాణం అది. ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమైన ఆయన వ్యాసం ఇక్కడ అందిస్తున్నాం.*

ఒక నవభారతం ఆవిర్భవిస్తోంది. జిడిపి ఒక్కటే కాదు... ఆత్మగౌరవం, అవకాశాలు కొలమానంగా మదింపు చేసిన పురోగతి అది. కడప పట్టణానికి చెందిన గృహిణి అన్నం లక్ష్మీ భవాని జూట్ బ్యాగ్‌ల తయారీ యూనిట్ ప్రారంభించుకునేందుకు ముద్రా రుణం తీసుకున్నారు. హర్యానాకు చెందిన జగ్‌దేవ్ సింగ్ ఏఐ యాప్ ఆధారంగా తన పంటలకు సంబంధించిన నిర్ణయం తీసుకున్నారు. పొగ లేని వంటగది పొందడంతో పాటు తన పిల్లలతో నాణ్యమైన సమయం గడిపేందుకు మీరా మాంఝి అనే మహిళ ఉజ్వల పథకం కింద ఎల్‌పిజి కనెక్షన్ తీసుకున్నారు.

ఇవే భారత్‌లోని నేటి గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో రోజువారీ జీవనంలో కనిపించే వాస్తవాలు. సంస్థాగత సంస్కరణలు, చిట్టచివరి పౌరుని కూడా సాధికారం చేయడంపై విశ్వాసం గల నాయకత్వం ద్వారా వచ్చిన మార్పులివి.



## మూలస్తంభం 1: మౌలిక వసతుల్లో పెట్టుబడులు

- గత 11 సంవత్సరాల్లో పెట్టుబడి వ్యయాలు గణనీయంగా పెరిగాయి. 2025-26 సంవత్సరంలో ఈ వ్యయం రూ.11.2 లక్షల కోట్లకు చేరింది. పెట్టుబడుల్లో ఏర్పడిన ఈ వృద్ధి ప్రభావం భౌతిక, డిజిటల్, సామాజిక మౌలిక వసతుల్లో స్పష్టంగా కనిపిస్తోంది.
- గత 11 సంవత్సరాల కాలంలో దేశంలో భౌతిక మౌలిక వసతులు వేగంగా పెరిగాయి. సుమారు 59,000 కిలోమీటర్ల నిడివి గల హైవేలను నిర్మించారు. 37,500 కిలోమీటర్ల నిడివి గల రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగింది.
- ఆధునిక భారత్‌కు చిహ్నంగా భావించే చీనాబ్, అంజి వంతెనలు ఇటీవలే ప్రారంభమయ్యాయి. ఈ వంతెనల మీదుగా వందే భారత్ ప్రయాణం కశ్మీర్ ప్రజలకు ఒక కలగా ఉండేది. ఈ రోజు ఒకటి వస్తుందన్న ఆలోచన తమలో ఎన్నడూ రాలేదు అని ఒక ప్రయాణికుడు కన్నీళ్లతో అన్నాడు.
- ఈ అనుసంధానత రైల్వేల నుంచి డిజిటల్ హైవేల వరకు విస్తరించింది. భారతదేశ ప్రభుత్వ డిజిటల్ మౌలిక వసతులు (డిపిఐ) ప్రపంచానికే ఒక బెంచ్‌మార్క్‌గా మారాయి. యుపిఐ, ఆధార్, డిజిలాకర్ వంటి మౌలిక వసతుల పరిధి, సమ్మిళితత్వంపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అధ్యయనం జరుగుతోంది. 141 కోట్లకు పైబడిన ఆధార్ రిజిస్ట్రేషన్లు, రోజువారీగా జరుగుతున్న 60 కోట్ల యుపిఐ లావాదేవీలు వాటి పరిధి, ఆమోదనీయతకు దర్పణం పడుతున్నాయి. టెక్నాలజీని ప్రజాస్వామికం చేయాలన్న ఆలోచనే దీనికి మూలం.
- భారత ఏఐ మిషన్ వెనుక గల విజన్ కూడా ఇదే. జిపియులుగా వ్యవహరించే 34,000 పైబడిన హై-స్పీడ్ కంప్యూటర్ చిప్‌లు ఇప్పుడు అందరికీ అందుబాటులో ఉన్నాయి. అది కూడా ప్రపంచ వ్యయాల్లో మూడో వంతు ధరకే అందుబాటులో ఉండడం విశేషం. ఏఐ అభివృద్ధికి ప్రత్యేకించి ఏఐ నమూనాల్లో శిక్షణకు ఈ చిప్‌లు చాలా అవసరం. దీనికి మరింత మద్దతు ఇవ్వడం లక్ష్యంగా 370కి పైగా డేటా సెట్లు; అభ్యాసం, ఇన్నోవేషన్ కోసం వినియోగానికి సిద్ధంగా ఉన్న 200 ఏఐ నమూనాలు ఏఐ కోశ అందుబాటులో ఉంచింది.
- ఈ విస్తరణ టెక్నాలజీకే కాదు...విద్య, ఆరోగ్య సంరక్షణ, కనీస వసతులకు విస్తరించింది. గత 11 సంవత్సరాల కాలంలో వైద్య కళాశాలల సంఖ్య 387 నుంచి 780కి పెరిగింది. ఎయిమ్స్ సంఖ్య 7 నుంచి 23కి పెరిగింది. ఎంబిబిఎస్, పిజి సీట్ల సంఖ్య రెట్టింపు పైబడి పెరిగింది. నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ వసతులు అందరికీ అందుబాటులో ఉంచాలన్న బలీయమైన కట్టుబాటుకు ఇది నిదర్శనం.

### ఆచరణలో అంత్యోదయ

ప్రారంభం నుంచి మా మార్గదర్శక సిద్ధాంతం అంత్యోదయ. అంటే సమాజంలో అట్టడుగు ప్రజలను కూడా ఉద్ధరించడం. గత 11 సంవత్సరాల కాలంలో పెట్టిన ప్రతీ పెట్టుబడి, ప్రతీ నవకల్పనకు మూలం ఈ దృక్కోణమే. సరళమైనవే అయినప్పటికీ అత్యంత శక్తిమంతమైన నాలుగు మూల స్తంభాల ఆధారంగా ప్రధానమంత్రి



## మూలస్తంభం 2: సమ్మిళిత వృద్ధి

- ఎన్ని జీవితాలను ఎంతగా ప్రభావితం చేయగలుగుతోందన్నదే మన అభివృద్ధి నమూనా ప్రత్యేకత. దేశంలో 53 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. ఇవి యూరప్ జనాభా కన్నా అధికం. 4 కోట్ల గృహాలు, 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారు. నేడు 10 కోట్లకు పైగా కుటుంబాలు వంటచెరకు బదులుగా స్వచ్ఛమైన ఎల్‌పిజితో వంట చేసుకుంటున్నాయి.
- "హర్ ఘర్ జల్" పథకం కింద పంపుల ద్వారా నీటి కనెక్షన్ గల గృహాల సంఖ్య 14 కోట్లకు చేరింది. ఆయుష్మాన్ భారత్ కింద 35 కోట్ల మందికి పైగా ప్రజలకు ఆరోగ్య బీమా కవరేజి అందుబాటులో ఉంది. 11 కోట్ల మంది పైగా రైతులు నేడు పిఎం-కిసాన్ పథకం ద్వారా ప్రత్యక్ష ఆదాయ మద్దతు పొందుతున్నారు.
- ఉజ్వల 10వ కోటి లబ్ధిదారైన మీరా మాంఝి వంటి వారి కథనాల ద్వారా ఈ సంఖ్యలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తన ఖాతాలో రూ.2.5 లక్షలు ప్రత్యక్షంగా ఎలా జమ అయ్యాయో ఆమె ప్రస్తావించింది. ఆమెకు ప్రస్తుతం హర్ ఘర్ జల్ పథకం కింద పైప్‌ల ద్వారా నీటి కనెక్షన్ ఉంది. ప్రతీ నెలా ఉచిత రేషన్ అందుతోంది. ఉజ్వల పథకం కింద పొగలేని వంటగది ఉంది.
- ఇటీవలి చరిత్రలో సమ్మిళిత వృద్ధిలో ఏర్పడిన భారీ వృద్ధి ఇది.

## మూలస్తంభం 3: తయారీ, ఇన్నోవేషన్

- దేశంలో పారిశ్రామిక వృద్ధిని ఉత్తేజితం చేసి ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా 2015 సంవత్సరంలో మేం మేక్ ఇన్ ఇండియా పథకం ప్రారంభించాం. నేడు దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ 6 రెట్లు పెరిగి రూ.12 లక్షల కోట్లు దాటింది. ఎలక్ట్రానిక్ ఎగుమతులు 8 రెట్లు పెరిగి రూ.3 లక్షల కోట్లు దాటడమే కాకుండా దేశం నుంచి అత్యధికంగా ఎగుమతి అవుతున్న వస్తువుల జాబితాలో ఒకటిగా చేరాయి. నేడు భారత్ మొబైల్ ఎగుమతుల్లో ప్రపంచంలో రెండో స్థానం ఆక్రమించింది.
- కొత్తగా రూపొందించిన ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీ పథకం కింద దేశంలో ఎలక్ట్రానిక్ విడిభాగాలు తయారుచేస్తూ తయారీ విలువ ఆధారిత వ్యవస్థ మరింత లోతుగా పాదుకునేలా చేస్తున్నాం.
- సమాంతరంగా భారత సెమీ కండక్టర్ కార్యక్రమం సైతం ఒక బ్లూ ప్రింట్ స్థాయి నుంచి విజయపథంలో నడిచే స్థాయికి చేరింది. దేశంలో తొలి వాణిజ్యపరమైన ఫ్యాబ్ ప్రస్తుతం నిర్మాణంలో ఉంది. ఐదు ఓశాట్ యూనిట్లు నిర్మాణం దశలో ఉన్నాయి. దేశీయ ఐపితో 20 పైగా చిప్‌సెట్లను భారత విద్యార్థులు, ఇంజనీర్లు డిజైన్ చేశారు. దేశంలోని 270 విశ్వవిద్యాలయాలకు ప్రపంచ శ్రేణి ఇడిఏ టూల్స్ అందుబాటులోకి తెచ్చాం. ఈ చర్యలన్నింటి ఫలితంగా దేశంలో ప్రపంచం అంతా ఆధారపడదగిన సెమీ కండక్టర్ ప్రతిభావంతులు తయారుకావడానికి పునాది పడింది.



## మూలస్తంభం 4: చట్టాల సరళీకరణ

గత దశాబ్ది కాలంలో పరిపాలనలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకుంది. 1500 పైగా కాలం చెల్లిపోయిన చట్టాలను ఉపసంహరించారు. 40,000 పైగా నిబంధనలు తొలగించారు. పౌరుల వైపు అనుమానాస్పదంగా చూడడం కాకుండా ఆత్మగౌరవంతో వ్యవహరించే వారుగా గుర్తిస్తూ విశ్వసనీయత, నిరాడంబరత పునాదులుగా రూపొందించినవే టెలికాం చట్టం, డిపిడిపి చట్టం వంటి కొత్త చట్టాలు. ఇవి పెట్టుబడులు, ఇన్నోవేషన్, వ్యవస్థీకరణను ప్రోత్సహిస్తూ నైతికతతో కూడిన వృద్ధి ఆవృత్తాన్ని సృష్టించింది.

## మోదీ సిద్ధాంతం

- గత 11 సంవత్సరాల కాలంలో ఉగ్రవాదం పట్ల భారత్ వైఖరి మారింది. నాడు సర్జికల్ దాడులు, వైమానిక దాడుల నుంచి తాజాగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ వరకు అన్ని ఉగ్రవాద వ్యతిరేక పోరాట చర్యల్లోనూ స్పష్టతను, సాహసాన్ని భారత్ ప్రదర్శించింది. ప్రతీ ఒక్క స్పందనలోనూ తనదైన విధివిధానాలతో వేగం, నిర్ణయాత్మకతను భారత్ ప్రకటించింది.
- ఉగ్రవాద దాడులపై ఇలా సరికొత్త రీతిలో స్పందించడం మోదీ సిద్ధాంతాల్లో ఒకటి. దీనికి మూడు మూలస్తంభాలున్నాయి. భారతదేశ షరతుల పరిధిలో నిర్ణయాత్మక ప్రతీకారం, అణు బ్లాక్‌మెయిల్‌ను సహించని వైఖరి; ఉగ్రవాదులు, వారిని స్పాన్సర్ చేసే వారి మధ్య ఎలాంటి తేడా లేదన్న స్పష్టత.
- దేశీయ టెక్నాలజీలు, సామర్థ్యాల వినియోగం ఈసారి మన స్పందనలోని విశిష్టత. వికసిత్ కావాలనుకుంటున్న ఏ దేశం అయినా తన ప్రజలను కాపాడుకోవడమే కాదు, ఆత్మనిర్భరత సాధించడం కూడా అవసరం. భారత్ ఇప్పుడు అదే చేసింది.

## నమ్మకం

- గతంలో గణాంకాల ఆధారంగా వృద్ధిని మదింపు చేసే వారు. కాని నేడు ఎన్ని జీవితాలు పరివర్తన చెందాయి అనే కొలమానం ఆధారంగా మదింపు చేస్తున్నారు. ఒక గృహిణి ఉపాధి కల్పించే యజమానిగా మారింది. ఒక రైతు వ్యవసాయంలో ఏఐ యాప్ ఉపయోగిస్తున్నాడు. ఒక తల్లి వంటగది ఇక ఏ మాత్రం పొగచూరి ఉండదు. దేశవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న నిశ్శబ్ద విప్లవాలు ఇవి.
- 2004 సంవత్సరంలో అటల్ జీ పరిపాలనా కాలం ముగిసే నాటికి భారత్ ప్రపంచంలో 11వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు భారత్ అదే స్థానంలో నిలిచిపోయింది. అలా ఒక దశాబ్ది వేగం మనం కోల్పోయాం. గత దశాబ్ది కాలంలో పిఎం మోదీ సంస్కరణాత్మక విధానాల ప్రభావంతో భారత్ తిరిగి వేగాన్ని అందుకుంది. నేడు మనం ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే బాటలో బలంగా నిలబడింది.
- ఈ 11 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఏర్పడిన సమ్మిళిత వృద్ధి ప్రజలకు సబ్సిడీలు లేదా సేవల స్థానంలో విలువైన నమ్మకాన్ని అందించింది. మెరుగైన భవిష్యత్తు మాత్రమే జాతిని పురోగమన పథంలో నడిపించగలుగుతుందన్న దృఢ విశ్వాసం అది

నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపు దిద్దుకున్నదే ఈ విజన్. అనుసంధానం చేసే మౌలిక వసతుల నిర్మాణం, సమ్మిళితత్వానికి దోహదపడే వృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే తయారీ రంగం, సాధికారం చేయగల సరళమైన వ్యవస్థల ఏర్పాటు ఈ నాలుగు మూలస్తంభాలు.

# రాజకీయాల్లో యంగ్ టర్క్



***ఉత్తర్ ప్రదేశ్ తూర్పు ప్రాంతంలో ఒక ప్రఖ్యాతమైన నానుడి ఉంది. అక్కడ ప్రజలు తమ రక్తంలో అధిక పరిమాణంలో ఐరన్ కలిగి ఉండాలని కోరుకుంటారట. ఈ ప్రాంతంలోనే బల్లియాలో చంద్రశేఖర్ జన్మించారు. విద్యార్థి రాజకీయాల నుంచి దేశ ప్రధానమంత్రి హోదా వరకు ఎదిగిన వ్యక్తి ఆయన. ఆయనలోని గట్టి పట్టుదల, సాహసం, ధైర్యం కారణంగా ఆయనను రాజకీయాల్లో యంగ్ టర్క్‌గా వ్యవహరించే వారు. ఆయన ఎవరికీ ఎన్నడూ తల వంచలేదు. "కావాలంటే నన్ను జైలుకు పంపి నా నోరు మూయించండి. కాని నా ప్రశ్నించే శక్తిని మీరెన్నడూ బలహీనపరచలేరు" అని చంద్రశేఖర్ తరచు చెబుతూ ఉండే వారు. ప్రధానమంత్రిగా స్వల్ప కాలమే పని చేసినప్పటికీ జాతి నిర్మాణం విషయంలో ఆయన ఆలోచనలు, ప్రయత్నాలను దేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుంది.***

ఉత్తర్ ప్రదేశ్‌లోని బల్లియా జిల్లాకు చెందిన ఇబ్రహీంపట్టి గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో చంద్రశేఖర్ 1927 ఏప్రిల్ 27వ తేదీన జన్మించారు. ఆయన పిన్న వయసులోనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. తిరుగుబాటు స్వభావం, ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించగల శక్తిమంతమైన ప్రసంగాల ద్వారా ఆయన సుప్రసిద్ధులయ్యారు. ఈ స్వభావమే ఆయనను ప్రగతిశీలునిగా మార్చింది. దృఢమైన కట్టుబాటు, ధైర్యం, నిజాయతీతో స్వార్థపూరిత శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ నాటి కాలంలో "యంగ్ టర్క్" నాయకుడుగా పేరొందారు. ఎమర్జెన్సీ కాలంలో అరెస్టు చేసి జైలుకి పంపిన అధికార పార్టీ నాయకుల్లో చంద్రశేఖర్ ఒకరు. ఆయన అధికార రాజకీయాలను ఎప్పుడూ వ్యతిరేకించే వారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక మార్పునకు కట్టుబడే రాజకీయాలకు విలువ ఇచ్చేవారు.

చంద్రశేఖర్ పాటించే నైతిక విలువలు, మర్యాద అసాధారణం. ఆయన ప్రవర్తనలో అది స్పష్టంగా కనిపించేది. ఏకాంతంగా ఉన్నా, అందరి సమక్షంలో ఉన్నా ఎప్పుడైనా అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆయన "గురూజీ" అని పిలవడమే ఇందుకు స్పష్టమైన నిదర్శనం. అదొక్కటే కాదు... సభలో ఉన్నప్పుడు కూడా వాజ్‌పేయిని ఉద్దేశించి "గురూజీ క్షమించండి, మిమ్మల్ని నేను కొంచెం విమర్శిస్తున్నాను" అనే వారు. బల్లియా నుంచి ఆయన ఎనిమిది సార్లు ఎంపిగా పని చేశారు. 1983 జనవరి 6వ తేదీ నుంచి జూన్ 25వ తేదీ వరకు దక్షిణాదిలోని కన్యాకుమారి నుంచి న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వరకు 4,260 కిలోమీటర్లు ఆయన పాదయాత్ర చేశారు. ప్రజలను కలుసుకుంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవడం ఆయన పాదయాత్ర లక్ష్యం.



జననం : 17 ఏప్రిల్, 1927 | మరణం : 8 జూలై 2007

కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, హర్యానా సహా దేశవ్యాప్తంగా ఆయన 15 భారత్ యాత్ర కేంద్రాలు ఏర్పాటు చేశారు. దేశంలో వెనుకబడిన ప్రాంతాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తూ ప్రజలను విద్యావంతులను చేయడంలో సామాజిక, రాజకీయ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం ఈ కేంద్రాల పని. అప్పటి ప్రధానమంత్రి విపిసింగ్ రాజీనామా అనంతరం 1990 నవంబరు 10వ తేదీ నుంచి 1991 జూన్ 21వ తేదీ వరకు చంద్రశేఖర్ భారత ప్రధానమంత్రిగా పని చేశారు. 2007 జూలై 8వ తేదీన ఆయన మరణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనను గుర్తు చేసుకుంటూ "చంద్రశేఖర్‌జీ అద్భుత వ్యక్తిత్వం గల మనిషి. ప్రజాస్వామిక విలువలకు కట్టుబాటు, పేదరిక నిర్మూలనకు చేసిన కృషి కారణంగా ఆయన విస్తృత గౌరవం పొందారు. బలహీన వర్గాలు, సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాల సంక్షేమం కోసం ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు" అని కొనియాడారు. ●



ఆపరేషన్ సిందూర్ ప్రచార ప్రతినిధివర్గంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భేటీ

## భారతదేశ స్వరాన్ని ప్రపంచానికి వినిపించిన

# అఖిల-పక్ష ప్రతినిధివర్గం

*ఏప్రిల్ 22వ తేదీన జమ్ము-కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన పిరికిపంద దాడి అనంతరం సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ద్వారా భూమి, నీరు, ఆకాశం మూడింటిలోనూ తన వ్యూహాత్మక శక్తి ఏమిటో ప్రపంచానికి భారత్ చూపించింది. దీనికి తోడు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం గురించి ప్రపంచానికి చాటి చెప్పేందుకు నియమించిన ఏడు ప్రతినిధివర్గాలు మే నెల చివరిలో భద్రతా మండలి సభ్య దేశాలు సహా ప్రధాన భాగస్వామ్య దేశాలన్నింటిలోనూ పర్యటించాయి. వివిధ పార్టీలకు చెందిన ఎంపిలు, మాజీ దౌత్యవేత్తలు ఈ ప్రతినిధి వర్గాల్లో సభ్యులుగా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 10వ తేదీన తన అధికార నివాసంలో ఆ ప్రతినిధి వర్గాల సభ్యులందరినీ కలిసి ప్రపంచ వేదికలపై భారతదేశ వాక్కును వినిపించడంలో వారు చూపిన అంకిత భావాన్ని ప్రశంసించారు.*

ఉగ్రవాదానికి సంబంధించి ఆధారాలను మాత్రమే ప్రపంచానికి చూపడంతోనే భారత్ ఇప్పుడు సద్దుకుపోదు. ఉగ్రవాదులకు అంతే బలమైన సమాధానం కూడా ఇస్తుంది. ఆ స్పందన ప్రతిధ్వని ప్రపంచం అంతటా వినిపించింది. పహల్గాంపై ఉగ్రవాదుల పిరికిపంద దాడి అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ నిర్వహించిన ప్రతీకార చర్య ఎంత బలంగా ఉంటుందో ప్రపంచం కళ్లారా చూసింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ దేశాలకు వివరించడానికి నియమించిన అఖిల పక్ష ప్రతినిధి వర్గం విభిన్న దేశాల్లో పర్యటించింది. ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సిందూర్ గురించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరి గురించి సమగ్రంగా వివరించి దేశానికి తిరిగివచ్చిన అనంతరం ఆ ప్రతినిధివర్గం సభ్యులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి తమ పర్యటన అనుభవాలను ఆయనతో పంచుకున్నారు. ఈ విందు సమావేశంలో పిఎం మోదీ ఒక గంట పైగా ఆ ప్రతినిధివర్గం సభ్యులతో గడిపి, వారందరినీ వ్యక్తిగతంగా



**విభిన్న దేశాల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధివర్గాల సభ్యులతో సమావేశమయ్యాను. శాంతికి భారతదేశ కట్టుబాటు, ఉగ్రవాద ముప్పును నిర్మూలించాల్సిన అవసరం గురించి సవివరంగా చర్చించాను. భారతదేశ వాక్కును వారందరూ వినిపించిన తీరు మనందరికీ గర్వకారణం.**

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

# ఒకటే లక్ష్యం, ఒకే సందేశం, ఐక్య భారతం



**గ్రూప్ 5**

ఈ బృందం అమెరికా, పనామా, గుయానా, బ్రెజిల్, కొలంబియా సందర్శించింది. కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ శశి థరూర్ ఈ బృందానికి నాయకత్వం వహించారు. ఎల్‌జేపీ (రామ్ విలాస్ పాశ్వాన్) ఎంపీ శాంభవి చౌదరి, జేఎంఎంకు చెందిన సర్ఫరాజ్ అహ్మద్, తెలుగుదేశం పార్టీకి చెందిన జీఎం హరీష్ బాలయోగి, శివసేనకు చెందిన మిలింద్ దేవర, మాజీ దౌత్యవేత్త తరంజిత్ సింగ్ సంధు ఈ బృందం సభ్యులుగా ఉన్నారు.

**గ్రూప్ 2**

బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నాయకత్వంలోని ఈ బృందం బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, యూరోపియన్ యూనియన్, ఇటలీ, డెన్మార్క్ సందర్శించింది. శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది, మాజీ కేంద్ర మంత్రి ఎంజే అక్బర్, మాజీ దౌత్యవేత్త పంకజ్ శరణ్ ఈ బృందంలో ఉన్నారు.

**గ్రూప్ 7**

ఎన్‌సీపీ (శరత్ చంద్ర పవార్) ఎంపీ సుప్రియా సూలే నాయకత్వంలోని ఈ బృందం ఈజిప్టు, కతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికా సందర్శించింది. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ, బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ, మాజీ దౌత్యవేత్త సయ్యద్ అక్బరుద్దీన్ ఈ బృందంలో ఉన్నారు.



జాతీయ ఐక్యతకు శక్తిమంతమైన ప్రతిరూపం:
**ఏడు ప్రతినిధివర్గాల నాయకులు**



శశి థరూర్, కాంగ్రెస్



రవి శంకర్ ప్రసాద్, బీజేపీ



సంజయ్ కుమార్ ఝా, జేడీయూ



వైజయంత్ పాండా, బీజేపీ



కనిమొళి కరుణానిధి, డీఎంకే



సుప్రియా సూలే, ఎన్‌సీపీ



శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, శివసేన




కలిశారు. ఆయన అన్ని ప్రతినిధివర్గాలతోనూ మాట్లాడారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం గురించిన వాస్తవాన్ని ఈ ప్రతినిధివర్గ సభ్యులు ప్రపంచానికి వివరించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ ఉమ్మడి సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఏ తీరులో ఉన్నా దానికి వ్యతిరేకంగా భారతదేశం ఏకాభిప్రాయంతో వ్యవహరిస్తుందని, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో బలమైన వైఖరిని ప్రదర్శిస్తుందని ఈ అఖిల పక్ష ప్రతినిధివర్గం ప్రపంచ దేశాలకు నిరూపించి చూపింది. ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించరాదన్న భారతదేశ విధానంపై వారంతా ప్రపంచానికి బలమైన సందేశం ఇచ్చారు. ●



G
S
T



# ఆర్థిక వ్యవస్థ

# అమృత యాత్ర

***దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 67 ఏళ్ల తర్వాత... అంటే- 2014 నాటికి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2.04 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరగలిగింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సంస్కరణల పరంపర అత్యావశ్యకంగా మారింది. వారసత్వంగా సంక్రమించిన అనేక కష్టనష్టాల నడుమ సంస్కరణల పర్వం మొదలైంది. ఈ ప్రయాణంలో ఒక కీలక ఘట్టం దేశం 17 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వస్తుసేవల పన్ను (జీఎస్టీ) రూపంలో 2017 జూలై 1న ఆవిష్కృతమైంది. దీని ఫలితంగా జపాన్‌ను అధిగమిస్తూ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ద్వారా భారత్ మరో కీలక ఆర్థిక విజయాన్ని అందుకుంది. ఈ అద్భుత విజయంతో 'వికసిత భారత్' సాకారం దిశగా దేశం మరో అడుగు ముందుకేసింది...***

**భారత్ ప్రగతి సాధించాలంటే దేశాన్ని ఆధునికత వైపు మళ్లించడం ఒక్కటే మార్గం. కాబట్టి, మనం సమయం వృథా చేయకుండా ముందుకెళ్లడం అత్యంత ముఖ్యం.**

దేశ అగ్ర నాయకత్వానికి బలమైన సంకల్పం ఉంటే– ఫలితం సదా అద్భుతంగానే ఉంటుంది. ఈ క్రమంలో 'వికసిత భారత్' సంకల్పంతో అమృత యాత్ర వైపు భారత్ అడుగులు వేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వప్న సాకారంలో భాగంగా దేశం ఓ కీలక ఆర్థిక విజయం సాధించడాన్ని మించి హర్షదాయక అంశం మరేముంటుంది. ఈ మేరకు భారత్ నేడు 4 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో 4వ అతిపెద్దఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) తాజా నివేదిక ఈ వాస్తవాన్ని ప్రపంచానికి చాటింది. భారత్ 'జీడీపీ' ఇప్పుడు 4.19 ట్రిలియన్ డాలర్లకు చేరడం ద్వారా జపాన్ను అధిగమించినట్లు ప్రకటించింది.

గతం ఆధారంగా భవిష్యత్తుకు రూపం ఇవ్వలేమన్నది నానుడి. కాబట్టే, వర్తమానంలోనే సరైన మార్గం ఎంచుకోవాలి. కాబట్టే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో దేశాన్ని తిరిగి గాడిలో పెట్టే క్రమంలో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించగల కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. ఆర్థిక వేగాన్ని అడ్డుకునే సంకెళ్లను ఛేదించడంపై ఆయన తొలుత చొరవ చూపారు. కాలం చెల్లిన చట్టాలను రద్దుచేశారు... పరిశ్రమలకు, పెట్టుబడిదారులకు ఏకగవాక్ష అనుమతుల వెసులుబాటు కల్పించారు. సానుకూల విధాన చట్రంతో పెట్టుబడులకు బలమైన వాతావరణ సృష్టికి నడుం బిగించారు. ఈ దిశగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలన్నిటి ఫలితంగా వాణిజ్య సౌలభ్యం ఇనుమడించింది. మరోవైపు సుపరిపాలన ఆధారంగా ఆర్థిక ప్రగతికి సాంకేతికతను జోడించడంతో పెట్టుబడులకు తగిన పటిష్ఠ వాతావరణం ఏర్పడింది. ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు భారత్ అత్యంత కీలక కూడలిగా ఆవిర్భవించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిత “వికసిత భారత్-2047” దృక్పథంతో నేటి అంతర్జాతీయ నేపథ్యంలో తిరుగులేని శక్తిగా తననుతాను ప్రతిష్ఠించుకునే దిశగా దేశం మరో కీలక ముందడుగు వేసింది. అందుకే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ- “మనమిప్పుడు ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందాం. అంటే- జపాన్‌ను అధిగమించి ముందడుగు వేశామని ప్రజలు సంతృప్తి పడతారు. అయితే, మనం 6 నుంచి 5వ స్థానంలోకి వచ్చినపుడు ప్రజల్లో ఆనందోత్సాహాలు మరో విధంగా వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా యువతరం ఎంతో గర్వించింది... కారణం- 250 ఏళ్లు మనల్ని పాలించిన బ్రిటన్ను వెనక్కునెట్టి మనం ఆ ఘనతను సొంతం చేసుకోవడమే. కానీ, ఇప్పుడు దేశం నాలుగో స్థానంలోకి వెళ్లడం కన్నా 3వ స్థానం చేరాలన్న ఆదుర్దాలో ఉంది. ఇక ఎంతమాత్రం ఎదురుచూసే స్థితిలో లేదు... ఒకవేళ ఎవరైనా వేచి చూద్దామన్నా, ‘మోదీ ఉండగా ఏదీ అసాధ్యం కాదు’ అనే నినాదం వినిపిస్తోంది” అన్నారు.

ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం భారత్ ప్రపంచంలో శరవేగంగా పురోగమిస్తున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ. ఈ మేరకు ‘ప్రపంచ ఆర్థిక పరిస్థితులు-అంచనాలు-డబ్ల్యూఈఎస్పీ’ పేరిట ప్రకటించిన తన అర్ధ వార్షిక నివేదికలో ఐరాస వెల్లడించింది. ప్రపంచవ్యాప్త అనిశ్చితిలోనూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థ 6.3 శాతం వృద్ధి సాధించగలదని అందులో అంచనా వేసింది.

ఐక్యరాజ్య సమితి సీనియర్ ఆర్థికవేత్త ఇంగో పిటెర్లీ విశ్లేషణ



**ఇది మనకో గొప్ప అవకాశం... దేశంలోని నగర ఆర్థిక వ్యవస్థపై మనం దృష్టి పెడితే- ప్రస్తుత 4వ ఆర్థిక వ్యవస్థ స్థాయి నుంచి 3వ స్థానానికి చాలా త్వరగా చేరుకోగలం. ఒకప్పుడు- భారత్ ఎందుకు? అనే భావన ఉండేది... ఇప్పుడు దేశంలో సంస్కరణల ప్రభావాన్ని పరిశీలిస్తే, ‘భారత్ఎందుకు కాగూడదు?’ అంటున్నారు.**

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**






ప్రకారం– భారత్లో వినియోగంతోపాటు ప్రైవేట్ రంగ సంస్థలలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగడమే ఈ వృద్ధికి దోహదం చేసింది. ఇక వచ్చే సంవత్సరంలో మన ఆర్థిక వ్యవస్థ 6.4 శాతం దాకా వృద్ధిని సాధించగలదని కూడా ఐరాస నివేదిక అంచనా వేసింది.

**భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు**

భారత్ ఒకనాడు... అంటే– 2013లో 'దుర్బల పంచకం'గా పరిగణనలోగల ఐదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉండేది. కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇవాళ ప్రపంచంలోనే శరవేగంగా పురోగమించే ఆర్థిక వ్యవస్థగా రూపొందింది. అనేక కీలక ఆర్థిక సంస్కరణలు విజయవంతం కావడమే ఇందుకు కారణం. అన్నిటినీ మించి... ద్రవ్యోల్బణం నియంత్రణ, వాణిజ్య సౌలభ్యానికి ప్రోత్సాహం ఫలితంగా ప్రపంచ ర్యాంకులలో భారత్ 2014 నాటి 142వ స్థానం నుంచి




నేడు 63వ స్థానానికి దూసుకెళ్లింది. ద్రవ్య లోటును తగ్గించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. పన్నుల వలయాన్ని ఛేదించే వ్యవస్థ అమలులోకి వచ్చింది. నిరర్థక ఆస్తుల తగ్గింపు దిశగా బ్యాంకింగ్ సంస్కరణలకు ప్రాధాన్యమిచ్చింది. ఇళ్ల కొనుగోలుకు బ్యాంకులు, ఇతర ఆర్థిక సహాయ సంస్థలిచ్చే రుణాలపై వడ్డీ శాతం తగ్గించడంతో అనేకమందికి సొంతింటి కల నెరవేరింది. ఇవన్నీ భారత ఆర్థిక వ్యవస్థ సానుకూల పయనాన్ని ప్రతిబింబించే ఈ వాస్తవాలు. భారత్ ప్రపంచ ప్రధాన ఆర్థిక శక్తిగా ఆవిర్భవించేందుకు ఇక ఎంతోకాలం పట్టదని ఇవన్నీ సూచిస్తున్నాయి.

భారీ విపత్కర పరిస్థితులలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం ఏ ప్రభుత్వానికైనా సులభసాధ్యం కాదన్నది నిరూపిత వాస్తవం. అందునా... కోవిడ్-19 వంటి మహమ్మారి విజృంభణ భారత ఆర్థిక వ్యవస్థను కుంగదీసిన సమయంలో అత్యంత క్లిష్టం. కానీ, ఈ సవాలును అవకాశంగా మార్చుకుంటూ అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకోవడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకత. మొక్కవోని దీక్షతో సవాళ్లను

> **“ దేశంలో ఒకనాడు ‘వ్యాపార భయం’ ఉండేది... కానీ, గత దశాబ్దంలో మా ప్రభుత్వం దాన్ని ‘వాణిజ్య సౌలభ్యం’గా మార్చేసింది. మౌలిక సదుపాయాలలో కల్పనలో అద్భుత ప్రగతి సాధించాం. రవాణా, తదితర సౌకర్యాలపై వ్యయం తగ్గింది... సామర్థ్యం ఇనుమడించింది. వికసిత భారత్ వైపు పయనంలో ప్రైవేట్ రంగాన్ని ఓ కీలక భాగస్వామిగా మా ప్రభుత్వం పరిగణిస్తోంది.**
>
> – నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

## భారత ఆర్థిక వ్యవస్థ

**10 ఏళ్లలో 105 శాతం వృద్ధి సాధించింది**

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నివేదించిన మేరకు భారత ఆర్థిక వ్యవస్థ 2015-2025 మధ్య దశాబ్ద కాలంలో దాదాపు 105 శాతంతో వృద్ధిని సాధించింది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఇది అత్యంత వేగవంతమైన ఆర్థిక వృద్ధి. కాగా- ఈ పదేళ్లలో అమెరికా జీడీపీ పరిమాణం 66 శాతం పెరిగి 18.3 ట్రిలియన్ల నుంచి 30.3 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనాలు పేర్కొన్నాయి. అలాగే చైనా ఆర్థిక వ్యవస్థ 11.1 ట్రిలియన్ల నుంచి 19.5 ట్రిలియన్ డాలర్లకు పెరిగి... అంటే- 46 శాతంతో వృద్ధి సాధిస్తుందని అంచనాలు తెలిపాయి.

## వర్తుల ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహంలో అగ్రగామిగా భారత్

### ...2050 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల విపణిగా రూపొందగలదు

ప్రపంచవ్యాప్తంగా వర్తుల ఆర్థిక వ్యవస్థ 2030కల్లా అదనపు ఆర్థిక ఉత్పత్తికి 4.5 ట్రిలియన్ డాలర్ల విలువను జోడించగలదు. ఉత్పత్తి-వినియోగంలో సంప్రదాయ "టేక్-మేక్-వేస్ట్" నమూనాను వీలైనంత మేర వదిలించుకుంటే ఇది సాధ్యమవుతుంది. ముఖ్యంగా భారత్‌కు సంబంధించి 2050కల్లా వర్తుల ఆర్థిక వ్యవస్థ 2 ట్రిలియన్ డాలర్లకుపైగా మార్కెట్ విలువను సృష్టించగలదని అంచనా. అంతేగాక సుమారు కోటి ఉద్యోగావకాశాలను కూడా అందించగలదు. అందుకే, కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాల్లో వర్తుల ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టింది. కర్బన ఉద్గారాల తగ్గింపు, పర్యావరణ సంబంధిత లక్ష్యాలను గడువుకు ముందే భారత్ సాధించడానికి కారణమిదే...

- మొత్తం 11 వ్యర్థ వర్గాలపై కార్యాచరణ ప్రణాళికలను వర్తుల ఆర్థిక వ్యవస్థ ఖరారు చేసింది.
- ఇందులో భాగంగా ప్లాస్టిక్ ప్యాకేజింగ్, బ్యాటరీ, టైర్లు, వినియోగించిన ఇంధనం, ఇ-వ్యర్థాలు సహా గడువు తీరిన వాహనాలపై మార్కెట్ ఆధారిత 'ఉత్పత్తిదారు బాధ్యత విస్తృతి' (ఇపిఆర్) సూత్రాన్ని అన్వయిస్తూ నిబంధనలను ప్రకటించింది.
- 'యూఎన్ఎఫ్‌సీసీసీ', అందులో ఆమోదించిన పారిస్ ఒప్పందంలో ఒక భాగస్వామిగా, భారత్ 2015లో తన తొలి జాతీయ నిర్ధారిత ప్రణాళిక (ఎన్‌డిసి)ను సమర్పించింది.
- దీంతోపాటు 2070 నాటికి నికర శూన్య ఉద్గార స్థాయి దిశగా దీర్ఘకాలిక స్వల్ప ఉద్గార పురోగమన వ్యూహాన్ని కూడా సమర్పించింది. తదనుగుణంగా భూతాప సంగ్రహణ వాయు ఉద్గారాల నుంచి ఆర్థిక వృద్ధిని భారత్ విడదీసి చూపింది.
- వర్తుల ఆర్థిక వ్యవస్థపై సమావేశం సందర్భంగా ఆమోదించిన 'జైపూర్ తీర్మానం' (2025-2034) ఒక స్వచ్ఛంద, నిబంధనరహిత, రాజకీయేతర నిబద్ధతతో కూడిన ఒప్పందం. వర్తుల ఆర్థిక వ్యవస్థ వైపు మళ్లడానికి, రాబోయే పదేళ్లలో వనరుల సామర్థ్యం మెరుగుకు అనువైన సమగ్ర చట్రాన్ని ఇది సమకూర్చింది.

ఎదుర్కొనడం, విపత్కర పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడం ఆయన నాయకత్వ విశిష్టత. కరోనా వంటి ప్రపంచ మహమ్మారిపై పోరుకు ఒక రూపం ఇవ్వగలగడం ఇందుకు నిదర్శనం. కాబట్టే, ఆ సమయంలో దేశవ్యాప్త దిగ్బంధం అమలులో ఉన్నప్పటికీ భారత్ స్థిరంగా ముందడుగు వేసింది. "దృఢ సంకల్పం ఉంటే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదు... ఏ మార్గమూ కష్టమైనది కాబోదు. దేశాన్ని స్వయం సమృద్ధం చేసే సంకల్పంతోపాటు అందుకు మార్గం కూడా ఉంది" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. వనరులు, సామర్థ్యంతోపాటు ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రతిభ భారత్ సొంతమనడంలో సందేహం లేదు. దేన్నయినా సాధించగలమనే పట్టుదలగల భారతీయులు ఆ స్వప్నాన్ని సాకారం చేసుకునేదాకా విశ్రమించరు. అందుకే, అంతర్జాతీయ రేటింగ్ సంస్థలు సహా అనేక దేశాలు భారత్‌ను శరవేగంగా పురోగమించగల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా అగ్రస్థానంలో నిలిపాయి.


### సరికొత్త ఆర్థిక లక్ష్యాలవైపు పయనం

భారత్ 2019లో ఓ కీలక ఘట్టాన్ని ఆవిష్కరిస్తూ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. అదే ఊపులో 2025కల్లా జపాన్‌ను అధిగమించి నాలుగో స్థానానికి చేరుకుంది. అయితే, 2011 నాటికి 11వ స్థానంలో ఉన్న మనం, రెండున్నర శతాబ్దాలు దేశాన్నేలిన బ్రిటన్‌ను కూడా వెనక్కు నెట్టాం. నవ భారతానికి, దాని శక్తిసామర్థ్యాలకు ఇదే తిరుగులేని నిదర్శనం. కోవిడ్-19 మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి సవాళ్లతో కుదేలైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లనుంచీ కోలుకుంటున్న సమయంలో భారత్ ఈ విజయాన్ని సాధించింది. ప్రపంచం ఒకవైపు తన మునుపటి స్థాయిని చేరడానికి ఆపసోపాలు పడుతుండగా, భారత ఆర్థిక వ్యవస్థ కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. అందుకే, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై తాజా అంచనాలలో అంతర్జాతీయ ద్రవ్య నిధి భారత్‌ను ప్రపంచంలో శరవేగంగా పురోగమించే ప్రధాన ఆర్థిక వ్యవస్థగా గుర్తించింది.

వస్తుసేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో గణనీయ వృద్ధి, మూలధన వ్యయం పెంపు, ఎగుమతులలో అసాధారణ సామర్థ్యం వంటివి ఒక శక్తిమంతమైన, పునరుత్థాన ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను ప్రపంచం ముందు నిలిపాయి.

## ప్రపంచంలో శరవేగంగా పురోగమించే ఆర్థిక వ్యవస్థ

'ప్రపంచ ఆర్థిక దృక్కోణం-2025' పేరిట అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకటించిన నివేదిక ప్రకారం- భారత్ ఈ ఏడాది కూడా ప్రపంచంలో శరవేగంగా పురోగమించే ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుంది. అలాగే 2025-26లో మన దేశం 6.3 నుంచి 6.8 శాతందాకా వృద్ధి సాధించగలదని 2024-25 ఆర్థిక సర్వే అంచనా వేసింది. అంటే- అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థల అంచనాల మేరకు శరవేగంగా పురోమించే ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతుంది.





## భారత జీడీపీ వృద్ధి తీరు

| జీడీపీ | సంవత్సరం |
|---|---|
| 1 ట్రిలియన్ డాలర్లు | 2007 (స్వాతంత్ర్యం తర్వాత 60 ఏళ్లు) |
| 2 ట్రిలియన్ డాలర్లు | 2014 (ఏడు సంవత్సరాల్లో రెట్టింపు) |
| 3 ట్రిలియన్ డాలర్లు | 2021 (ఏడేళ్లు పట్టింది) |
| 4 ట్రిలియన్ డాలర్లు | 2025 (కేవలం 4 సంవత్సరాలు) |

## ప్రపంచంలో 5 అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థలు

'ఐఎంఎఫ్' తాజా నివేదిక ప్రకారం భారత్ ప్రపంచంలో నేడు 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారి, జీడీపీ 4.19 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ క్రమంలో జపాన్‌ను కూడా భారత్ అధిగమించడమే ఇందులో అత్యంత ప్రత్యేకత. 'ఐఎంఎఫ్' తాజా గణాంకాల ప్రకారం 5 ప్రపంచ అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల జాబితా ఇలా ఉంది-




**భారత్ ఆర్థిక వృద్ధి 2025లో 6.2 శాతం, 2026లో 6.3 శాతంగా ఉంటుందని ఐఎంఎఫ్ అంచనా. అంతేగాక 2027కల్లా ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కూడా పేర్కొంది. ప్రపంచ ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే వృద్ధి రేటు ఎక్కువగా ఉండటం గమనార్హం.**


మహమ్మారి దుష్ప్రభావం నుంచి విజయవంతంగా కోలుకోవడమేగాక ప్రపంచ రాజకీయ అనిశ్చితి మధ్య కూడా అత్యంత వేగంగా వృద్ధి పథాన సాగిన దేశంగా గుర్తింపు తెచ్చాయి.

కోవిడ్ మహమ్మారి వేళ సముచిత ఆర్థిక విధానాల అనుసరణ, సమగ్ర రీతిలో.. సరైన దిశగా నడిపే చర్యలపై సంకల్పం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. తయారీ రంగంలో స్వావలంబన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం 'స్వయం సమృద్ధ భారతం' (ఆత్మనిర్భర్ భారత్), 'మేక్ ఇన్ ఇండియా' వంటి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 14 రంగాలలో ప్రవేశపెట్టిన ఉత్పత్తి సంధానిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం మరింత ఉత్తేజమిచ్చింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రపంచ పోటీతత్వంతో తీర్చిదిద్దుతూ స్వదేశీ పారిశ్రామికవేత్తలను సంసిద్ధులను చేయడం ఈ పథకం ధ్యేయం. ఆయా రంగాల్లో 'పీఎల్ఐ' పథకం లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టించి, ఆర్థిక వ్యవస్థ పురోగమన వేగం కొనసాగేందుకు దోహదం చేసింది. తయారీ రంగాన్ని గరిష్ఠ స్థాయికి చేర్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## జీఎస్టీతో వ్యాపార నిర్వహణ సరళం

సమాఖ్య తత్వానికి అసమాన ఉదాహరణగా 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ-2017 జూన్ 30, జూలై 1 మధ్య అర్ధరాత్రి దేశం వాస్తవిక పథంలో పాదం మోపింది. ఆర్థిక ప్రపంచంలో వస్తుసేవల పన్ను (జీఎస్టీ) ఒక విప్లవంగా మారి, యావద్దేశానికీ దిశానిర్దేశం చేస్తూ ఆర్థిక వ్యవస్థకు కొత్త కోణాన్ని జోడించింది. జీఎస్టీ అంటే వస్తువులు, సేవలపై విధించే ఏకరీతి పన్ను. ఇది అమలులోకి వచ్చిన సందర్భంగా దీన్ని 'సుగమ-సరళ పన్ను'గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. దీనికిముందు కేంద్ర, రాష్ట్రాల స్థాయిలో పన్నుల వ్యవస్థ భిన్నంగా ఉండేది. వ్యాపారవేత్తలు అనేక రకాల పన్నుల వలయం నడుమ కార్యకలాపాలు నిర్వర్తించాల్సి వచ్చేది. కానీ, జీఎస్టీ ప్రవేశంతో దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులోకి వచ్చింది.




దృక్పథం, ఆలోచన ధోరణికి భారత మొబైల్ ఫోన్ పరిశ్రమ ఓ తిరుగులేని ఉదాహరణ. దీంతో భారత్ ప్రపంచంలో మొబైల్ ఫోన్ల ప్రధాన దిగుమతిదారు స్థాయి నుంచి అంతర్జాతీయ తయారీ కూడలి స్థాయికి దూసుకెళ్లింది. ఆ మేరకు 2014-15లో 60 మిలియన్ యూనిట్లుగాగల ఉత్పత్తి సామర్థ్యం 2023-24 నాటికి 5 రెట్లకుపైగా పెరిగి, 330 మిలియన్ యూనిట్ల స్థాయికి చేరింది.

**ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారిన తయారీ రంగం**

> "జాతీయ ప్రయోజనాలే పరమావధిగా ఎంతటి సాహసోపేత నిర్ణయమైనా తీసుకోగల ప్రభుత్వం నేడు దేశంలో ఉంది. గతంలో పాలకులు రాజకీయంగా ఇలాంటి సాహసం చేయలేని దుస్థితిలో ఉన్నందున జీఎస్టీ వ్యవస్థ అమలు ఏళ్ల తరబడి మరుగున పడింది. అయితే, జీఎస్టీ అమలులోకి రావడమే కాకుండా రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లను మనమిప్పుడు చూస్తున్నాం.
>
> - నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

## ఆర్థిక సంస్కరణల దిశగా కీలక చర్యలు (2014-2024)




### సంస్కరణల సహిత ప్రయాణం

- దేశంలో 2014 నుంచి దాదాపు 40 వేల అనవసర నిబంధనల రద్దు.
- వ్యాపారాలకు అవరోధంగా నిలిచే దాదాపు 3,800 చట్టాల రద్దు లేదా సరళీకరణ.
- కంపెనీల సవరణ చట్టం, ఆర్థిక అశక్తత-దివాలా చట్టం, ఏకగవాక్ష అనుమతుల వ్యవస్థ, కార్పొరేట్ పన్ను తగ్గింపు, ‘పీఎల్ఐ’ వంటి కీలక సంస్కరణలు, పథకాలు దేశంలో వాణిజ్య సౌలభ్యం పెంచాయి.



**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై విధాన సరళీకరణతో పరిశ్రమలలో పెట్టుబడులకు కొత్త బాటలు పడ్డాయి.**

సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమల రంగం-‘ఎంఎస్ఎంఈ’ దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన వెన్నెముకగా పరిగణనలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీన్ని బలోపేతం చేయడానికి అనేక కీలక చర్యలు తీసుకున్నారు. వీటిలో కోవిడ్ సమయాన ప్రవేశపెట్టిన ‘అత్యవసర దశలవారీ రుణ హామీ పథకం’ (ఈసీఎల్‌జీఎస్) ఒకటి. దీనికింద కోటికిపైగా సూక్ష్మ-చిన్న-మధ్యతరహా సంస్థలకు ఆర్థిక చేయూత లభించి, వాటిని శాశ్వత మూసివేత నుంచి రక్షించింది. అలాగే ‘ఎంఎస్ఎంఈ’ నిర్వచనాన్ని ప్రభుత్వం తొలిసారి సవరించింది. కార్మిక, పర్యావరణ చట్టాల్లో మార్పు వంటి సంస్కరణల ఫలితంగా ‘ఎంఎస్ఎంఈ’ రంగ కార్యకలాపాల విస్తరణ, పురోగమనానికి మార్గం సుగమమైంది. కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల 2014 తర్వాత తయారీ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారింది. ‘మేక్ ఇన్ ఇండియా’ వంటి కార్యక్రమ ప్రభావంతో వస్త్ర, ఔషధ, వాహన, రసాయన, ఉక్కు, ఎలక్ట్రానిక్స్ వంటి ప్రధాన పరిశ్రమలన్నీ బలోపేతమయ్యాయి. తద్వారా భారత్ నేడు వ్యవసాయ రంగంలోనే కాకుండా ఇతరత్రా ఉత్పత్తుల ప్రధాన


## 'వృధ్యాబ్దం' (గ్రోతేడ్)లో బలమైన పునాదులు

- భారత పారిశ్రామిక రంగం 2024-25లో 'ఐపీవో'ల ద్వారా మునుపెన్నడూ లేనిరీతిలో గరిష్ఠంగా రూ.1,62,387 కోట్ల పెట్టుబడులను సమీకరించింది.
- చిన్న మదుపరుల సంఖ్య 2020లో కేవలం 4.9 కోట్లు కాగా, 2024 డిసెంబరులో 13.2 కోట్లకు పెరిగింది. భారత దీర్ఘకాలిక ఆర్థిక సామర్థ్యంపై విశ్వాసం ఇనుమడించడాన్ని ఈ వృద్ధి వేగం ప్రతిబింబించింది.

**జాతీయ రహదారుల విస్తరణ వేగం 2014లో 91,287 కిలోమీటర్లు కాగా, 2025 మార్చి నాటికి 1,46,204 కిలోమీటర్ల స్థాయికి పెరిగింది.**



**160**
**విమానాశ్రయాలు దేశవ్యాప్తంగా పనిచేస్తుండగా, వీటిలో 145 విమానాశ్రయాలు, 2 జల విమానాశ్రయాలు, 13 హెలిపోర్టులు ఉన్నాయి.**





- కొత్త తయారీ యూనిట్లకు 2024 వరకు పన్నును 15 శాతంగా కొనసాగించడంతోపాటు అంకుర సంస్థలకు ఏడాదిపాటు పన్ను ప్రోత్సాహకాల పొడిగింపు వంటి చర్యలు కొన్నేళ్లుగా ఆయా రంగాల వికాసానికి, తద్వారా ఉపాధి సృష్టికి తోడ్పడ్డాయి.
- షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల (ఎస్‌సీబీ)లలో స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి 2024 డిసెంబరులో 2.6 శాతానికి తగ్గి, 12 సంవత్సరాల కనిష్ఠ స్థాయికి దిగివచ్చింది.


**32%** **పెరిగిన ఎలక్ట్రానిక్ ఎగుమతులు... 2024-25లో మొత్తంమీద అగ్రస్థానానికి చేరాయి.**

**$374.1** **బిలియన్ డాలర్ల మేర 2024-25లో భారత్ నుంచి పెట్రోలియమేతర ఎగుమతులు ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయి.**

## గత దశాబ్దంలో స్థిరంగా పెరుగుతూ వచ్చిన భారత్ మొత్తం ఎగుమతులు








**34** రెట్లు.. గత దశాబ్దంలో పెరుగుదల భారత

రక్షణ ఉత్పత్తులు ఇవాళ దాదాపు 100 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి... వ్యూహాత్మక రక్షణ పరికరాల ప్రపంచ సరఫరాదారుగా ఇనుమడిస్తున్న భారత్ ప్రతిష్ఠకు ఇదొక నిదర్శనం.


మొబైల్ దిగుమతిదారు స్థాయి నుంచి ప్రపంచ తయారీ కూడలిగా ఎదిగిన భారత్.








> మన దైనందిన జీవితాల్లో వీలైన ప్రతి సందర్భంలోనూ దేశీయ ఉత్పత్తుల వాడకానికి ప్రాధాన్యమిద్దామని ప్రతినబూనుదాం. ఇది ఆర్థిక స్వావలంబనకు పరిమితమైన అంశం ఒక్కటే కాదు...దేశ పురోగమనంలో మనమూ భాగస్వాములం కాగలిగే స్ఫూర్తి.
>
> – నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



## వాణిజ్య సౌలభ్య కల్పనతో ఎఫ్‌డీఐలకు ఆకర్షణ పెరిగింది


దేశంలో పెట్టుబడుల పెంపు లక్ష్యంగా 2014 తర్వాత ప్రభుత్వం అనేక రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతించింది. లోగడ 'ఎఫ్‌డీఐ'లకు అపార అవకాశాలున్నా, నాటి పాలకులు దూరం పాటించారు. అయితే, 'మేక్ ఇన్ ఇండియా', 'మేక్ ఫర్ ది వరల్డ్' కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం 100 శాతం దాకా 'ఎఫ్‌డీఐ'ని అనుమతిస్తూ నిబంధనలు సడలించి.. ప్రధానంగా తయారీ రంగానికి పునరుత్తేజమిచ్చింది.

**భారత్‌లో పెట్టుబడులు పెట్టే మూడు ప్రధాన దేశాలు**





- మొత్తంమీద 112 దేశాలు భారత్‌లో పెట్టుబడులు పెడుతుండగా, 2013-14నాటికి ఈ జాబితాలోని దేశాల సంఖ్య 89 మాత్రమే.

**భారత్‌కు ఎఫ్‌డీఐ రాక**





- గడచిన 25 ఏళ్లలో భారత్‌కు వచ్చిన ఎఫ్‌డీఐ 1072 బిలియన్ డాలర్లు కాగా, ఇందులో 70 శాతం గత 11 సంవత్సరాల్లో వచ్చినవే.

**గత 11 సంవత్సరాల్లో ఎఫ్‌డీఐ వృద్ధి**





**భారత విదేశీ మారక నిల్వల్లో పెరుగుదల**




- 691 బిలియన్ డాలర్లతో భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద విదేశీ మారక నిల్వలుగల దేశంగా ఉంది.

**11 సంవత్సరాలలో రెట్టింపును దాటిన విదేశీ మారక నిల్వలు**




- భారత రిజర్వు బ్యాంకు వద్ద 2024 సెప్టెంబరు చివరి నాటికి బంగారం నిల్వలు 854.73 మెట్రిక్ టన్నులు కాగా, అందులో 510.46 టన్నులు దేశంలోనే ఉన్నాయి.
- ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సమాఖ్య (ఈఎఫ్‌టీఏ) సభ్య దేశాలు రాబోయే 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల విలువైన 'ఎఫ్‌డీఐ'కి హామీ ఇచ్చాయి. అయితే, ఇది 500 బిలియన్ డాలర్ల స్థాయికి చేరగలదని అంచనా.

ఎగుమతిదారుగా రూపొందింది.

గడచిన 5 సంవత్సరాల గణాంకాలను ఒకసారి పరిశీలిస్తే, ఈ రంగం ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో దాదాపు 12.5 శాతంతో వృద్ధిని సాధించింది. అటుపైన 2025లో దాదాపు రూ.83 లక్షల కోట్ల చారిత్రక స్థాయిని అందుకుంది. ఈ మేరకు జీడీపీలో దాదాపు 17 శాతం వాటాతో ఉద్యోగ సృష్టిలోనూ ఈ రంగం తనవంతు తోడ్పాటునిస్తోంది.

కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా ఉద్యోగ సృష్టితోపాటు మునుపెన్నడూ పట్టించుకోని తయారీ రంగాలపైనా నిశితంగా దృష్టి సారించింది. ఇందుకు తాజా, సముచిత ఉదాహరణ సెమీకండక్టర్ల తయారీ. ప్రపంచంలో ప్రతి ఎలక్ట్రానిక్ ఉత్పత్తిలో వాడే సెమీకండక్టర్ చిప్‌ల కోసం భారత్ లోగడ దిగుమతులపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ, ఇవాళ సెమీకండక్టర్ మిషన్ ద్వారా తొలిసారి దేశంలోనే వాటి తయారీపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టింది. ఈ విధంగా ప్రధానమంత్రి మోదీ చురుకైన నాయకత్వంలో భారత్ పెట్టుబడి ప్రాధాన్య గమ్యంగానూ రూపొందింది. 'జీఎస్టీ, ఐబీసీ, ఎఫ్‌డీఐ' సహా పాలనలో నిరంతర మెరుగుదల, వాణిజ్య సౌలభ్య కల్పన, నిబంధనల

### పేదరికం నుంచి 11 ఏళ్లలో 27 కోట్లమంది భారతీయులకు విముక్తి

ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం- గత 11 సంవత్సరాల్లో దాదాపు 27 కోట్ల మంది భారతీయులు దుర్భర పేదరికం నుంచి విముక్తులయ్యారు. ఈ నివేదిక గణాంకాల మేరకు 2011-12లో దుర్భర పేదరికం 27.1 శాతం కాగా, 2022-23లో ఏకంగా 5.3 శాతానికి దిగివచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇది 18.4 శాతం నుంచి 2.8 శాతానికి పడిపోగా, పట్టణ ప్రాంతాల్లో 10.7 శాతం నుంచి అత్యల్ప స్థాయికి.. అంటే- 1.1 శాతానికి క్షీణించింది. ఇక 2005-06లో 53.8 శాతంగాగల బహుకోణీయ పేదరికం 2019-21కల్లా 16.4 శాతానికి, 2022-23లో 15.5 శాతానికి దిగివచ్చింది. మొత్తంమీద దుర్భర పేదరికంలో మగ్గుతున్నవారి సంఖ్య 11 సంవత్సరాలలో 34.44 కోట్ల నుంచి 7.52 కోట్లకు తగ్గింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన ఆర్థిక వ్యవస్థలో చేపట్టిన విధానపరమైన, ఆర్థిక వ్యవస్థాపరమైన సంస్కరణలే ఇందుకు కారణమనడంలో సందేహం లేదు.

### మే నెలలో 2.82 శాతానికి తగ్గిన చిల్లర ద్రవ్యోల్బణం.. ఆరేళ్లలో అత్యంత స్వల్పం

వినియోగదారు ధరల సూచీ (సీపీఐ) ప్రాతిపదికన దేశంలో ద్రవ్యోల్బణం ఈ ఏడాది మే నెలలో 2.82 శాతానికి పతనమైంది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది అత్యంత స్వల్పం. గణాంక మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం- చిల్లర ద్రవ్యోల్బణ శాతం 2019 ఫిబ్రవరి తర్వాత ఇదే అత్యల్పం. ఇక ఆహార ద్రవ్యోల్బణం మే నెలలో 0.99 శాతానికి క్షీణించగా, 2021 అక్టోబరు తర్వాత ఇదే అత్యల్పం. ప్రధానంగా వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరుగుదలతో ఆహార ద్రవ్యోల్బణం వరుసగా 7వ నెలలోనూ తగ్గుముఖం పట్టింది. అలాగే, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం ద్వారా దేశంలోనూ ఇంధన ధరల్లో తగ్గుదల ఇందుకు దోహదం చేసింది. ఈ నేపథ్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 4 శాతంగాగల ద్రవ్యోల్బణ అంచనాను రిజర్వు బ్యాంకు 3.7 శాతానికి తగ్గించింది.

### ప్రతికూలతను అవకాశంగా మలచిన స్వయం సమృద్ధ భారత్

- ప్రధానమంత్రి మోదీ బలమైన ఆర్థిక నిర్వహణ సామర్థ్యం మహమ్మారి ఆరంభ దశనుంచే అన్నిరకాల ప్రతికూలతలను అవకాశాలుగా మలచింది. దీంతో అన్ని ఆర్థిక సూచీలూ భారత్ ఆర్థిక పునరుజ్జీవనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి.
- 'ఎంఎస్ఎంఈ'ల నుంచి 'ఎంఎన్‌సీ'ల వరకూ అన్ని కంపెనీల ఉత్పాదకత విస్తరిస్తూ- ఎగుమతి, సేవా రంగాలకు చారిత్రక సహకారం అందిస్తోంది.
- అనేక రంగాలలో వృద్ధి ఉద్యోగాలుగా మారడాన్ని అత్యధిక స్థాయి నియామకాల ఊపు స్పష్టం చేస్తోంది.

### ఏకాభిప్రాయంతో సంస్కరణలు

- సంక్లిష్ట సమయాల్లో అనేక సమూల సంస్కరణలను వ్యక్తిగతంగా ముందుకు తెస్తూ, ఏకాభిప్రాయంతో వాటి అమలు ద్వారా సరికొత్త సంప్రదాయానికి ప్రధానమంత్రి మోదీ శ్రీకారం చుట్టారు.
- సహకారాత్మక సమాఖ్యవాదానికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాలు స్వచ్ఛందంగా సంస్కరణలు చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించింది.
- ఈ సంస్కరణలు భాగస్వాములందరి ప్రయోజనాలకూ రక్షణనిచ్చాయి.

### మెరుగైన ఆర్థిక వ్యవస్థ రూపకల్పన

- వస్తుసేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థను ప్రవేశపెట్టడంతో మరింత విస్తరించిన అధికారికీకరణ.
- బకాయిల వసూళ్ల దిశగా ప్రభుత్వ కఠిన చర్యలతో నిరర్థక ఆస్తులు, వేగంగా ఆర్థిక నేరాల నిరోధం.
- కష్ట సమయంలో భారతీయ బ్యాంకింగ్, కార్పొరేట్ రంగాలకు 'ఆర్థిక అశక్తత-దివాలా చట్టం' రక్షణ.
- భారత్ నేడు శరవేగంతో 'డిజిటల్ ఆర్థిక వ్యవస్థ'గా రూపాంతరం చెందుతోంది.

భారం తగ్గింపు, అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు వగైరాల ఫలితంగా భారత్‌లోకి 'ఎఫ్‌డీఐ' ప్రవాహం స్థిరంగా పెరుగుతూ వచ్చింది.

ప్రభుత్వ కృషి ఫలితంగా గత 11 సంవత్సరాల్లో మన ఆర్థిక వ్యవస్థ గణనీయ మార్పులు చూసింది. అదే సమయంలో ఈ పరిణామం సమాజంలోని అన్ని వర్గాలపై సానుకూల ప్రభావం చూపింది.


**'ఎంఎస్ఎంఈ' రంగంపై ప్రత్యేక దృష్టి**

దేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయ పాత్ర పోషించే 'ఎంఎస్ఎంఈ' రంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. కోవిడ్ కాలంలో సకలం స్తంభించిన పరిస్థితిలో ఈ రంగాన్ని 'ఈసీఎల్‌జీఎస్' రక్షించింది. తద్వారా పరిశ్రమలకు రుణ సౌకర్యం లభించి, ₹2.39 లక్షల కోట్లకుపైగా నిరర్థక ఆస్తుల ముప్పు తప్పింది. అలాగే 1.13 కోట్ల పరిశ్రమలకు ఆర్థిక చేయూతతో 1.5 కోట్లకుపైగా ఉద్యోగాలు పదిలమయ్యాయి. అంటే- ప్రతి ఉద్యోగంపై నలుగురు సభ్యుల కుటుంబం ఆధారపడిందని భావిస్తే- 6 కోట్ల మంది జీవితాలకు భరోసా లభించింది.

## డిజిటల్ చెల్లింపుల విప్లవం

విక్రేత-వినియోగదారుల మధ్య చెల్లింపులలో ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ (యూపీఐ) సౌలభ్యం వల్ల జేబులో డబ్బులున్నా, లేకపోయినా జనం నేడు చేతిలో మొబైల్ ఫోన్‌తో బజారుకు వెళ్తున్నారు. యూపీఐతోపాటు రూపే కార్డుల వాడకం సరిహద్దులకు అతీతంగా విస్తరిస్తూ యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ దేశాల్లోనూ నేడు యూపీఐ వినియోగం మొదలైంది.

**గత 5 సంవత్సరాల్లో 10 రెట్లు పెరిగిన యూపీఐ లావాదేవీలు**







**49%**

**అంతర్జాతీయ డిజిటల్ చెల్లింపులలో భారత్ వాటా**

(ఏసీఐ ప్రపంచవ్యాప్త నివేదిక-2024)

## స్వయం సమృద్ధ భారత్ ప్యాకేజీ

కోవిడ్-19 వల్ల యావత్ ప్రపంచం స్తంభించినా 'స్వయం సమృద్ధ భారత్' ప్యాకేజీతో ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ఆదుకోవడమేగాక సామాన్యులను, పరిశ్రమలను కూడా జాగ్రత్తగా కాపాడింది. ఇందులో భాగంగా 'ఆత్మనిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన' కింద 2024 జనవరి వరకు 60.49 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించింది. కొత్త ఉద్యోగాల సృష్టితోపాటు కోవిడ్-19 ఫలితంగా తొలగించిన ఉద్యోగాల పునరుద్ధరణ దిశగా యజమానులను ప్రోత్సహించడానికి 2020 అక్టోబరులో ఈ పథకం ప్రారంభమైంది.

**₹29.8 లక్షల కోట్లు**

**కోవిడ్-19 సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను దుర్బలత్వం నుంచి రక్షించే దిశగా స్వయం సమృద్ధ భారత్ ప్యాకేజీ ప్రారంభం.**

### సమున్నత శిఖరాలకు దేశ ఆర్థిక వ్యవస్థ

దేశ జనాభాలో 50 శాతం 25 ఏళ్లలోపు యువతరమే. అంటే- ఉత్సాహం పరవళ్లు తొక్కే యువతరం చురుకైన ఆలోచనలతో నిరంతర ప్రగతిపథంలో పయనించగల దేశం మనది. అయితే, దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో ప్రభుత్వానికి అందుబాటులోగల వనరు సాధారణ బడ్జెట్ ఒక్కటే. అదీ ఆదాయ-వ్యయ కార్యకలాపాలకే పరిమితం. అయితే, వ్యవస్థ ప్రగతిలో యువతకు భాగస్వామ్యం దిశగా ప్రధానమంత్రి మోదీ వారిలో కొత్త ఉత్సాహం నింపారు. యావద్దేశం అభివృద్ధిలో పాలుపంచుకునేలా తొలిసారి కేంద్ర ప్రభుత్వం 115 వెనుకబడిన జిల్లాలను ఆకాంక్షాత్మక జిల్లాలుగా ప్రకటించింది. ఆర్థిక వ్యవస్థ పురోగమించడమంటే ఢిల్లీ, ముంబై వంటి నగరాల అవసరాలు తీర్చడానికి మాత్రమే పరిమితం కాదని ప్రధాని స్పష్టం చేశారు. చిట్టచివరి అంచెదాకా సౌకర్యాల కల్పన ద్వారా ప్రతి ఒక్కరినీ అధికారిక ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేయాలని నిర్దేశించారు.



## ‘ఎంఎస్‌ఎంఈ’ల బలోపేతంపై దృష్టి

*కేంద్ర ప్రభుత్వం 2020 మే నెలలో ‘అత్యవసర దశలవారీ రుణ హామీ పథకాన్ని’ ప్రారంభించింది. సూక్ష్మ-చిన్న-మధ్య తరహా సంస్థలు కోవిడ్-19 మహమ్మారి దుష్ప్రభావాలను అధిగమించి, తమ వ్యాపారాలను పునఃప్రారంభించేలా చేయడం దీని లక్ష్యం*

- ‘ఈసీఎల్‌జీఎస్’ కింద ‘ఎంఎస్‌ఎంఈ’లకు రూ.3.68 లక్షల కోట్లకుపైగా ఆర్థిక సహాయానికి ఆమోదం.... 1.20 కోట్ల మందికిపైగా రుణగ్రహీతలకు ప్రయోజనం.

- ‘ఎంసీజీఎస్-ఎంఎస్‌ఎంఈ’ కింద హామీ రక్షణ రూ.100 కోట్లకు పెరిగింది. అలాగే ‘ఎంఎస్‌ఎంఈ’లకు మంజూరు చేసిన రూ.100 కోట్ల వరకు రుణ సదుపాయానికి పరస్పర రుణ హామీ పథకం కింద 60 శాతందాకా హామీ రక్షణ.

## పన్నెండేళ్ల కనిష్ఠానికి ‘జీఎన్‌పీఏ’

*భారత ద్రవ్య, ఆర్థిక రంగాలు 2024-25లో చక్కని పనితీరు కనబరిచాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల రుణ ప్రదానం స్థిరంగా పెరిగింది. ఆ మేరకు షెడ్యూల్ బ్యాంకుల లాభదాయకత నిలకడగా మెరుగుపడటాన్ని ‘స్థూల నిరర్థక ఆస్తుల’ (జీఎన్‌పీఏ) క్షీణత ప్రస్ఫుటం చేసింది.*

- దేశవ్యాప్తంగా 2024 డిసెంబరులో ‘జీఎన్‌పీఏ’ 2.6 శాతానికి తగ్గి, పన్నెండేళ్ల నాటి అత్యల్ప స్థాయికి పతనం కాగా, బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతమైంది.



## ఉత్పత్తి సంధానిత ప్రోత్సాహక పథకం


*కేంద్ర ప్రభుత్వం 2020లో ఉత్పత్తి సంధానిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) ప్రవేశపెట్టింది. దేశీయ ఉత్పత్తి పెంపు, పెట్టుబడులను ఆకర్షించడం, దిగుమతులపై పరాధీనత తగ్గింపు, ఎగుమతుల పెంపు దిశగా ఇదొక ప్రగతిశీల కార్యక్రమం.*

- దేశవ్యాప్తంగా రూ.1.61 లక్షల కోట్ల పెట్టుబడుల సమీకరణ, రూ.14 లక్షల కోట్ల ఉత్పత్తి, రూ.5.31 లక్షల కోట్ల విలువైన ఎగుమతులతోపాటు 11.5 లక్షల ఉద్యోగాల సృష్టికి పీఎల్ఐ పథకం దోహదపడింది.

(*2020 ఏప్రిల్ నుంచి)



ఎందుకంటే ప్రాథమికంగా పనిచేసే వయస్సు, సామర్థ్యంగల వ్యక్తులలో ఏ ఒక్కరూ పేదలుగా పుట్టాలని కోరుకున్న వారు కాదు. అనేక ఆవశ్యక సౌకర్యాలు, అవకాశాలు లభించకపోవడమే వారు పేదలుగా మిగిలిపోవడానికి కారణం. దేశంలో ఎక్కడ నివసించే వారైనా స్త్రీ-పురుషులనే వ్యత్యాసం లేకుండా వ్యక్తిగత, సామూహిక సౌకర్యాల ప్రయోజనం పొందగలగాలి. తద్వారా జీవన సౌలభ్యం మెరుగుపడుతుంది. కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి, కోవిడ్ కాలంలో ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్ ఇటువంటి దీర్ఘకాలిక దృక్పథంపై ఆధారపడినవే. కాబట్టే, ఆర్థిక వ్యవస్థ మెరుగుదల సహా స్థిరత్వం వైపు పయనం సాధ్యమైందన్నది నిస్సందేహంగా వాస్తవం. దేశం, దాని అగ్ర నాయకత్వం త్రైమాసికం నుంచి త్రైమాసికం పద్ధతిలో కాకుండా దీర్ఘకాలిక దృక్పథంతో ఆలోచిస్తున్నందున అన్ని అంతర్జాతీయ సంస్థల అంచనాలను మించి, భారత్ మెరుగ్గా ముందంజ వేసింది. తదనుగుణంగా దూరదృష్టితో, జనజీవనం-ఆర్థిక వ్యవస్థల సమన్వయ సాధన ద్వారా వికసిత భారత్-2047 సంకల్పంతో అమృత కాల పయనం సజావుగా సాగుతోంది.



# కొత్త శిఖరాలను చేరిన జమ్మూకాశ్మీర్ మౌలిక సదుపాయాలు

***మౌలిక సదుపాయాల కల్పన ప్రగతికి కొత్త బాటలు వేయడమే కాకుండా సామాజిక ఆకాంక్షలను ఆశలు-ఆనందంతో సంధానిస్తుంది. ముఖ్యంగా కశ్మీర్ వంటి ప్రాంతంలో భౌగోళిక సవాళ్లు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ రైలు నెట్‌వర్క్ నిర్మించడం ఒక సమస్యగా ఉండేది. అయితే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్టుదలతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ రైలు నెట్‌వర్క్ ఇప్పుడు వాస్తవరూపం దాల్చింది. తదనుగుణంగా దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలుకుతూ ప్రధాని మోదీ... ఉధంపూర్ శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్, ప్రపంచంలోనే ఎత్తయిన చీనాబ్ రైలు వంతెన సహా భారత మౌలిక సదుపాయాల్లో సరికొత్త అద్భుతమైన తొలి కేబుల్ ఆధారిత వంతెన అంజి ఖాడ్‌ను ప్రారంభించారు...***

బలమైన, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు నవ భారతానికి ఓ గుర్తింపు తెచ్చిపెట్టడమే కాదు... మన దేశ శక్తిసామర్థ్యాలను కూడా వేనోళ్ల చాటుతున్నాయి. ఇందులో భాగంగా 272 కిలోమీటర్ల పొడవైన ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్టును ప్రధాని మోదీ జూన్ 6న జాతికి అంకితం చేశారు. అలాగే చీనాబ్, అంజి ఖాడ్ రైలు వంతెనల ప్రారంభం ద్వారా కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా రైల్వే నెట్‌వర్క్ స్వప్నాన్ని సాకారం చేశారు. దీంతో భారత్ శక్తిసామర్థ్యాలు ఎలాంటివో ప్రపంచానికి మరోసారి స్పష్టమైంది. అంతేకాకుండా శ్రీ మాతా వైష్ణో దేవి కట్రా–శ్రీనగర్ మార్గంలో రెండు వందే భారత్ రైళ్లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. తద్వారా 1972లో జమ్మూ వరకు ప్రయాణిస్తూ వచ్చిన రైలు సుదీర్ఘ కాలం తర్వాత ఎట్టకేలకు నేరుగా శ్రీనగర్‌కు చేరింది. ఈ రైలు ప్రాజెక్ట్ కశ్మీర్ లోయకు ఎంత ముఖ్యమైనదో ప్రారంభోత్సవ కార్యక్రమంలో జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రసంగం స్పష్టం చేసింది. ఈ మేరకు– తాను 8వ తరగతి చదువుతుండగా దీనికి శంకుస్థాపన చేశారని, నాటినుంచీ దీనిపై కలలతోనే ఎన్నో తరాలు గడిచిపోయాయని ఆయన గుర్తుచేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ– కఠిన భౌగోళిక ప్రాంతం, తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పర్వతాల పైనుంచి పడే బండరాళ్లు వంటి ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఇంజనీర్లు, కార్మికులతోపాటు ప్రభుత్వానికి కూడా ఈ ప్రాజెక్టు పెను సవాలు విసిరిందని తెలిపారు. కాగా,

చీనాబ్, అంజి ఖాడ్ వంతెనలను ప్రారంభిస్తూ– “మా ప్రభుత్వం సవాళ్లకు ఎదురొడ్డే మార్గాన్నే ఎంచుకుంది” అని



## చీనాబ్ వంతెన...

### ప్రపంచ ప్రసిద్ధ ఈఫిల్ టవర్‌కన్నా 35 మీటర్ల అధిక ఎత్తు

**359** మీటర్లు... నది మట్టం నుంచి వంతెన ఎత్తు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఈ ధనురాకార రైల్వే వంతెన ఒక వాస్తుశిల్ప అద్భుతం.

**1,315** మీటర్ల పొడవైన ఈ ధనురాకార వంతెన ఎత్తులో ఈఫిల్ టవర్‌కన్నా 35 మీటర్లు అధికం.

**260** కిలోమీటర్ల వేగంతో వీచే గాలులను కూడా ఈ నిర్మాణం తట్టుకోగలదు.

**28,660** మెట్రిక్ టన్నుల ఉక్కును ఈ వంతెన నిర్మాణం కోసం వినియోగించారు.

120 ఏళ్లపాటు ఈ వంతెన మన్నుతుందని అంచనా.

అలాగే పెను భూకంపం, పెనుతుఫాను గాలుల బీభత్సాన్ని కూడా ఈ వంతెన తట్టుకోగలదు.

**₹1,486** కోట్ల వ్యయంతో ఈ వంతెనను నిర్మించారు.

**కట్రా-శ్రీనగర్ మధ్య ఈ వంతెన మీదుగా వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రయాణం దాదాపు మూడు గంటల్లోనే పూర్తవుతుంది... అంటే- ప్రస్తుత ప్రయాణ సమయంలో 2 నుంచి 3 గంటలు కలసివస్తుంది.**

# ఆపరేషన్ సిందూర్

## స్వావలంబన భారత్ శక్తికి ప్రతిబింబం

*స్వావలంబన భారత్ శక్తిని ఆపరేషన్ సిందూర్ ఎలా ప్రతిబింబించిందో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివరించారు. అందుకే, ప్రపంచం నేడు భారత రక్షణ రంగ వ్యవస్థ గురించి చర్చించుకుంటున్నదని ఆయన వ్యాఖ్యానించారు. దీని వెనుకగల ఏకైక కారణం: 'మేక్ ఇన్ ఇండియా'పై దేశ సాయుధ దళాల విశ్వాసమే!*

- **సైన్యం ఏం చేసిందో... దాన్ని ప్రతి భారతీయుడు ఇప్పుడు పునరావృతం చేయాలి. ప్రభుత్వం బడ్జెట్‌లో 'మిషన్ మాన్యుఫ్యాక్చరింగ్' పేరిట ఒక సంకల్పం ప్రకటించింది. దీనికింద తయారీ రంగ నవ్యోత్తేజం దిశగా కృషి చేస్తోంది.**
- **గత 10 సంవత్సరాల్లో భారత్ ఒక ప్రధాన రక్షణ ఎగుమతిదారుగా మారింది. ఈ నేపథ్యంలో ప్రపంచ అగ్రశ్రేణి రక్షణ రంగ ఎగుమతిదారు దేశాల జాబితాలో భారత్ పేరును చేర్చడమే లక్ష్యం. ఈ దిశగా దేశం ఎంత వేగంగా ముందడుగు వేస్తే, అంతే వేగంగా ఉపాధి అవకాశాల సృష్టి సాధ్యమవుతుంది.**
- **సరిహద్దు ప్రాంతాల ప్రజలను కేంద్ర ప్రభుత్వం దేశానికి ముందు వరుస రక్షకులుగా పరిగణిస్తుంది. అందుకే, ఆయా జిల్లాల్లో అభివృద్ధి, భద్రతల బలోపేతం దిశగా మునుపెన్నడూ లేనిరీతిలో గత దశాబ్దం నుంచీ కృషి చేస్తోంది.**
- **ఇందులో భాగంగా ఆ ప్రాంతాల్లో దాదాపు 10,000 కొత్త బంకర్లను నిర్మించింది. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రజల ప్రాణరక్షణలో ఇవి కీలక పాత్ర పోషించాయి.**
- **జమ్మూకాశ్మీర్ డివిజన్ కోసం రెండు కొత్త సరిహద్దు దళాలతోపాటు మరో రెండు ప్రత్యేక మహిళా దళాల ఏర్పాటు ద్వారా రక్షణ సామర్థ్యం బలోపేతానికి చర్యలు చేపట్టారు.**
- **అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతం సహా ప్రతికూల భౌగోళిక పరిస్థితులుగల ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. కోట్లలో నిధులు వెచ్చిస్తోంది. ఈ మేరకు శక్తియుత గ్రామాల కార్యక్రమం కింద సరిహద్దు గ్రామాలలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.**
- **ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల జమ్మూకాశ్మీర్‌లోని 400 గ్రామాలకు లోగడ అనుసంధానం కరవైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని 1,800 కిలోమీటర్ల దాకా కొత్త రహదారులు నిర్మించడంతో ఆ గ్రామాల జన జీవన సౌలభ్యం ఇనుమడించింది.**



> "ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ ప్రాజెక్ట్...కేవలం పేరుకు పరిమితం కాదు. ఇది జమ్మూకాశ్మీర్ నవ్యోత్తేజానికి ఒక ప్రత్యేక గుర్తింపు... ఇది భారత సరికొత్త సామర్థ్యంపై ప్రపంచానికి ఓ చాటింపు.
>
> - నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

### ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్

స్వతంత్ర భారత్‌లో చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మక రైల్వే పనులలో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ ఒకటి. జమ్మూకాశ్మీర్‌లో సామాజిక-ఆర్థిక ప్రగతిని ఇది సరికొత్తగా నిర్వచిస్తుంది. అంతేకాకుండా ప్రకృతి ప్రతికూలతలను అధిగమించగల మానవ సంకల్పం, ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇదొక నిదర్శనం. అన్నింటికీ మించి... రాజకీయ సంకల్ప బలానికి ఈ ప్రాజెక్టు తిరుగులేని ఉదాహరణ. కఠిన భౌగోళిక పరిస్థితులుగల హిమాలయ పర్వత సానువుల నడుమ 272 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ ప్రాజెక్టుకు రూ.43,780 కోట్లు వెచ్చించారు. ఇందులో 119 కిలోమీటర్ల మేర 36 సొరంగాలతోపాటు లోయలు, శిఖరాలు, పర్వత కనుమలను అనుసంధానించే 943 వంతెనలు ఉండటం విశేషం.





## అంజి ఖాడ్...

### భారత్‌లో తొలి కేబుల్ ఆధారిత వంతెన

జమ్మూ నగరానికి దాదాపు 80 కిలోమీటర్ల దూరాన మంచు పరచుకున్న శిఖరాల నడుమ అంజి ఖాడ్ వంతెన అత్యంత ఆకర్షణీయంగా దర్శనమిస్తుంది. నది ఉపరితలం నుంచి 331 మీటర్లు ఎత్తునగల ఈ వారధి మార్గంలో 473.25 మీటర్ల పొడవైన కేబుల్ ఆధారిత వంతెన అత్యంత కీలకమైనది. ఈ వంతెన ప్రధాన విభాగం పొడవు 290 మీటర్లు కాగా, 96 హై-టెన్సైల్ కేబుళ్లు దీనికి ఆలంబనగా నిలుస్తాయి. ఈ కేబుళ్ల మొత్తం పొడవు 653 కిలోమీటర్లు. గంటకు 213 కిలోమీటర్ల వేగంతో వీచే పెనుగాలుల ధాటిని కూడా ఈ వంతెన తట్టుకోగలదు. డెక్‌పై 40 కిలోల 'టిఎన్‌టి' శక్తితో పేలుడు సంభవించినా చెక్కుచెదరని రీతిలో నిర్మితం కావడం దీని ప్రత్యేకత.

### జమ్మూ-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్

జమ్మూ-శ్రీనగర్ మధ్య ఉధంపూర్ శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ మార్గం ద్వారా వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభమైంది. దేశంలో ప్రయాణించే ఈ తరహా రైళ్లకు భిన్నంగా... హిమాలయాల్లో ఎముకలు కొరికే శీతాకాలపు చలిని తట్టుకోగలిగేలా దీన్ని రూపొందించారు. అందువల్ల మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువ ఉష్ణోగ్రతలోనూ ఇది సుతిమెత్తగా సాగిపోతుంది. చలిగాలులను నిరోధించే ఉష్ణోగ్రతగల విండ్‌షీల్డ్, అధునాతన ఉష్ణ వ్యవస్థ, ఇన్సులేటెడ్ టాయిలెట్లు వంటివి ఏడాది పొడవునా ప్రజల సౌకర్యవంతమైన ప్రయాణానికి భరోసా ఇస్తాయి. భూకంపం సంభవిస్తే తట్టుకునేలా ప్రకంపన నిరోధక (సీస్మిక్ డ్యాంపర్) పరికరాన్ని కూడా ఈ రైలుకు ఏర్పాటు చేశారు. వందే భారత్ రైలు ఆటంకం లేకుండా ప్రయాణించేలా ఈ మార్గంలో ఒక ప్రత్యేక మంచు విచ్ఛేదక రైలు హిమ ఫలకాల అడ్డు తొలగిస్తూ వెళ్తుంది.

ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ రెండు వంతెనలపై నడుస్తున్నపుడు బలమైన భారత్ సంకల్పంతోపాటు మన ఇంజనీర్లు, కార్మికుల సాహస-నైపుణ్యాలను తాను అనుభూతి చెందానని ఆయన అన్నారు. చీనాబ్ వంతెన ప్రపంచంలోనే ఎత్తయిన ధనురాకార వంతెన. "ప్రజలు ఐఫిల్ టవర్‌ను చూడటానికి పారిస్‌కు వెళ్తుంటారు... అయితే, ఈ వంతెన ఎత్తు దానికన్నా 35 మీటర్లు అధికం. ఇకపై పర్యాటకులు దీనిమీదుగా కశ్మీర్ సందర్శనకు వెళ్తారు. వాస్తవానికి ఈ వంతెనే ఒక ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా రూపొందుతుంది. దీనిపైగల సెల్ఫీ పాయింట్ వద్ద స్వీయ చిత్రాలు తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహపడతారు" అని చెప్పారు. ఇక అంజి ఖాడ్ వంతెన ఇంజనీరింగ్ ప్రతిభకు నిదర్శనం. ఈ రెండు వంతెనల నిర్మాణంలో ఇటుక, సిమెంటు, ఉక్కు-ఇనుము మాత్రమే కాకుండా భారత శక్తిసామర్థ్యాలు కూడా అంతర్భాగంగా ఉన్నాయి. ఆ మేరకు పీర్ పంజాల్ దుర్గమ పర్వత శ్రేణిపై ఠీవిగా నిలచిన ఈ కట్టడాలు మొక్కవోని భారతీయ సంకల్పానికి సజీవ చిహ్నాలుగా వెలుగొందుతాయి. వికసిత భారత్ స్వప్నం ఎంత భారీగా ఉంటే- సాహసం, సామర్థ్యం కూడా అదే సమున్నత స్థాయిలో ఉంటాయనే వాస్తవాన్ని చాటుతాయి. ●

# నైపుణ్యాభివృద్ధి...
## ఉజ్వల భవితకు ప్రణాళిక




*జనాభాలో 75 శాతానికిపైగా శ్రామిక శక్తిగల భారత దేశాన్ని విస్తృత యువశక్తికి నెలవుగానూ ప్రపంచం పరిగణిస్తోంది. తదనుగుణంగా భవిష్యత్ పారిశ్రామిక, సేవా రంగాల అవసరాలకు తగినట్లు యువతరాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 జూలైలో 'నైపుణ్య భారత్ యోజన'ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పదేళ్లు పూర్తికానున్న నేపథ్యంలో ఇప్పటిదాకా దీనికింద 1.63 కోట్ల మంది యువత శిక్షణ పొందారు. 'ఇండియా స్కిల్స్ రిపోర్ట్-2023' ప్రకారం' ఈ శిక్షణ తీసుకున్నవారిలో ఉపాధి పొందిన వారి శాతం 2014లో 33.9 కాగా, 2024లో 51.3కు పెరిగింది...*

భవిష్యత్ అవసరానుగుణ నైపుణ్య-అభ్యసన రంగాన్ని గత 11 సంవత్సరాల్లో భారత్ పునర్నిర్వచించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 నవంబరులో నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 2015 జూలై 15న నైపుణ్య భారత్ మిషన్ ప్రారంభమైంది. నాటినుంచీ గడచిన దశాబ్ద కాలంలో నైపుణ్యాభివృద్ధి సంబంధిత కార్యక్రమాల విస్తృత నెట్‌వర్క్ ద్వారా కోట్లాది పేద యువతకు వివిధ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చారు.

దేశ యువతకు ఉజ్వల భవిష్యత్ కల్పన లక్ష్యంగా ప్రారంభించిన నైపుణ్య

> "నైపుణ్యం, సామర్థ్యం ఉన్నపుడు మన జేబులు నిండటం మాత్రమేగాక వాటివల్ల జీవితానికి ఓ కొత్త శక్తి, ఆత్మవిశ్వాసం లభిస్తాయి. నైపుణ్యంగల వ్యక్తి ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా, తనకంటూ ఓ శక్తి అండగా ఉందని, అది తన ఆకలి తీర్చగలదని, ఎవరి ముందూ చేయిచాచే దుస్థితి రానివ్వదనే ధీమాతో జీవించగలడు.
>
> – నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



## భవిష్యత్తుకు సిద్ధమవుతున్న కార్మిక శక్తి

**6.42+** కోట్ల మందికిపైగా వివిధ కార్యక్రమాల ద్వారా గత దశాబ్ద కాలంలో శిక్షణ పొందారు.

### నైపుణ్యాభివృద్ధి పతకం కింద శిక్షణ

| పథకం | శిక్షణ పొందినవారు |
|---|---|
| పిఎంకెవీవై 1.0 (2015-16) | 19.86 లక్షలు |
| పిఎంకెవీవై 2.0 (2016-20) | 1.10 కోట్లు |
| పిఎంకెవీవై 3.0 (2020-21) | 7.37 లక్షలు |
| పిఎంకెవీవై 4.0 (2022-26) | 26.01 లక్షలు (2025 ఏప్రిల్ 18 వరకూ) |

- జాతీయ ఉద్యోగ శిక్షణార్థి పథకం (ఎన్ఏపీఎస్) కింద 2016 నుంచి ప్రత్యక్ష శిక్షణార్థి భృతి (స్టైపెండ్) చెల్లింపుతో 40 లక్షల మంది శిక్షణ పొందగా, వీరిలో 21 శాతానికిపైగా మహిళలున్నారు.

**30** లక్షల మందికిపైగా పేదలు 2018 నుంచి 2024 డిసెంబరు మధ్యకాలంలో జన్ శిక్షణ సంస్థాన్ కేంద్రాల ద్వారా శిక్షణ పొందగా, వీరిలో 82 శాతం లబ్ధిదారులు మహిళలు.

- దేశవ్యాప్తంగా వృత్తివిద్యా శిక్షణ పథకం కింద 2018-2024 మధ్య 80 లక్షల మందికిపైగా విద్యార్థులు పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలో (ఐటిఐ) శిక్షణ పొందారు. దేశంలో నేడు 14,615 'ఐటిఐ'లు నడుస్తుండగా, 2014నాటికి కేవలం 9,977 మాత్రమే ఉండేవి.
- వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఏటీఎంఏ)లో 2022-23, 2023-24 కాలంలో 76.72 లక్షల మంది రైతులు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య, తేనెటీగల పెంపకం వంటి వివిధ అంశాల్లో శిక్షణ పొందారు.

**6.14** లక్షల మంది యువత దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ నైపుణ్య యోజన కింద శిక్షణ పొందారు.



### కృత్రిమ మేధ నైపుణ్య రాజధానిగా మారుతున్న భారత్

అత్యంత విశ్వసనీయతగల ర్యాంకింగ్‌ల ప్రకారం- కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం, సామర్థ్యాలు, ఏఐ వినియోగ విధానాల రీత్యా అగ్రస్థానంలోగల దేశాల జాబితాలో భారత్ కూడా ఒకటిగా ఉంది. ప్రపంచ, జాతీయ ఏఐ జీవన సౌలభ్య ర్యాంకింగ్ సంబంధిత 42 సూచీల ప్రాతిపదికన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రకటించిన 4 అగ్రదేశాల జాబితాలో అమెరికా, చైనా, యూకే సహా భారత్ కూడా ఒకటి. ఇక అన్ని ప్రాజెక్టుల రీత్యా 24 శాతం వాటాతో భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నట్లు 'గిట్‌హబ్' ప్రకటించింది. కాగా, 2024 మార్చి 7న భారత్ ఒక 'ఏఐ' మిషన్‌ను ఆమోదించింది. దేశాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా బలమైన, సమగ్ర 'ఏఐ' ఆవరణ వ్యవస్థ స్థాపనే దీని సంకల్పం

**17.44** లక్షల మంది పేదలు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలలో శిక్షణ పొందారు.

నైపుణ్య భారత్ కార్యక్రమం కింద 4 లక్షల మందికిపైగా యువత కృత్రిమ మేధ, రోబోటిక్స్, డేటా తదితర అధునాతన రంగాల్లో శిక్షణ పొందారు.

**1,000** కి పైగా విద్యా సంస్థలు నైపుణ్య భారత్ కేంద్రాలుగా అనుసంధానితమయ్యాయి.

భారత్ మిషన్ ద్వారా పారిశ్రామిక రంగం అవసరాలు తీర్చేలా వారిని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

ఈ కార్యక్రమం కింద దేశమంతటా నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, సంస్థల నెట్‌వర్క్ ద్వారా నైపుణ్యం, పునరుజ్జీవనం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కూడా అందిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి యోజన (పీఎంకేవీవై), జన్ శిక్షణ సంస్థాన్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్, క్రాఫ్ట్స్‌మన్ శిక్షణ పథకం' వగైరాల కింద యువతను నిపుణులుగా తీర్చిదిద్దే కృషి కొనసాగుతోంది. దీంతోపాటు గ్రామీణ స్థాయిలో 'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ నైపుణ్యాభివృద్ధి యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలతోపాటు వ్యవసాయాభివృద్ధి మంత్రిత్వ శాఖ కూడా యువతను వివిధ నైపుణ్యాలతో సన్నద్ధం చేస్తోంది. గత దశాబ్దంలో ఇలాంటి అనేక కార్యక్రమాల ద్వారా, దేశవ్యాప్తంగా 6 కోట్ల మందికిపైగా యువత, పేదలు భవిష్యత్



## ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి యోజన-పీఎంకేవీవై 4.0

జాతీయ నైపుణ్యార్హతల చట్రానికి అనుగుణంగా 'పీఎంకేవీవై 4.0' కింద స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక ప్రాజెక్టులతోపాటు 15-59 ఏళ్ల మధ్య వయస్కులైన లబ్ధిదారులకు మునుపటి అభ్యసన ప్రాతిపదికన పునఃనైపుణ్యం, నైపుణ్యం పెంపు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వల్పకాలిక నైపుణ్య కార్యక్రమాలతో ఉద్యోగ శిక్షణను ఏకీకృతం చేయడం సహా జాతీయ ప్రాధాన్యాలతో జోడించడం ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణను పరిశ్రమ-ఆధారితంగా, మరింత అందుబాటులో ఉండేవిధంగా గణనీయంగా తీర్చిదిద్దారు. తద్వారా శిక్షణార్థులు వాస్తవ ప్రపంచ, పరిశ్రమానుభవం పొందగలుగుతారు. పరిశ్రమలు, నవయుగ సాంకేతికతల డిమాండ్‌కు అనుగుణంగా ఏఐ, 5జి సాంకేతికత, సైబర్ భద్రత, గ్రీన్ హైడ్రోజన్, డ్రోన్ సాంకేతికత వగైరాలపై 400కుపైగా కొత్త కోర్సులను కూడా ప్రారంభించారు.



**ప్రపంచ ఆర్థిక వేదిక నివేదన ప్రకారం...**

**100**

100 కోట్ల మందికిపైగా రాబోయే పాతికేళ్లలో అంతర్జాతీయ శ్రామికశక్తిలో భాగమవుతారు. వీరిలో ప్రతి మూడో, నాలుగో వ్యక్తి భారతీయుడై ఉంటారు. భవిష్యత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ప్రధాన పాత్ర పోషించగలదని, డాలర్ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా దోహదం చేయగలదని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

**ప్రపంచ నైపుణ్య పోటీలో పెరుగుతున్న భారత్ విశ్వసనీయత**

| సంవత్సరం | నైపుణ్యం | ర్యాంకు |
|---|---|---|
| 2013 | 22 | 33 |
| 2019 | 43 | 13 |
| 2022 | 50 | 11 |



### నైపుణ్యాభివృద్ధిని బలోపేతం చేసే కార్యక్రమాలివే

**1** పది దేశాలతో ఒప్పందం: కార్మిక వలసలు, రాకపోకలపై బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇజ్రాయెల్, తైవాన్, ఆస్ట్రియా, మారిషస్, ఆస్ట్రేలియా, పోర్చుగల్, ఫిన్లాండ్ దేశాలతో భారత్ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ దేశాలలో డిమాండ్ అనుగుణ నైపుణ్యానుసంధానం లక్ష్యంగా ఈ ఒప్పందాలు కుదిరాయి.

**2** 30 స్కిల్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లు: విదేశాలలో నిపుణ కార్మిక డిమాండ్‌ను తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 30 స్కిల్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా వారణాసి, భువనేశ్వర్‌లలో కేంద్రాలు ప్రారంభం కాగా, తొలి దశలో 10 కేంద్రాలు ఏర్పాటవుతాయి.

**3** స్కిల్ ఇండియా డిజిటల్ హబ్: డిజిటల్ అభ్యసన భాగస్వామ్య సంస్థలు అందించే బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, అనలిటిక్స్ సహా బహుళ అంశాలపై భవిష్యత్ కోర్సుల రూపకల్పన ద్వారా పారిశ్రామిక విప్లవం 4.0 కోసం భారత శ్రామిక శక్తిని సిద్ధం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

**4** పారిశ్రామిక విప్లవం 4.0 కోర్సులు: "పైథాన్ విత్ అడ్వాన్స్‌డ్ ఏఐ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫౌండేషన్, జనరేటివ్ ఏఐ, బిల్డ్ క్లాసికల్ మెషిన్ లెర్నింగ్ మోడల్స్ విత్ సూపర్‌వైజ్డ్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ ఎసెన్షియల్స్, అనలిటిక్స్ డేటా ఇన్ రిలేషనల్ డేటా వేర్‌హౌస్, సైబర్ సెక్యూరిటీ ఎసెన్షియల్స్, ఇంట్రడక్షన్ టు డేటా సైన్స్, కిసాన్ డ్రోన్ ఆపరేటర్, ఈవీ సర్వీస్ టెక్నీషియన్, బయో-వేస్ట్ మేనేజ్‌మెంట్" ఇతర సర్టిఫికేషన్ కోర్సులు ఈ వేదికపై అందుబాటులో ఉంటాయి.

**5** 5 నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్: యువతను నైపుణ్య సన్నద్ధులను చేయడం కోసం 2025-26 బడ్జెట్‌లో 5 'నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటును ప్రతిపాదించారు.

నైపుణ్యాలతో సన్నద్ధులయ్యారు. 'పీఎంకేవీవై' 2015లో ప్రారంభం కాగా, దీనిద్వారా 2025 ఏప్రిల్ 18 వరకూ తయారీ, ఆరోగ్య సంరక్షణ, ఐటీ, నిర్మాణం తదితర రంగాల్లో ధ్రువీకృత శిక్షణ ద్వారా 1.63 కోట్ల మందికిపైగా యువతను ఆచరణాత్మక నైపుణ్యంతో తీర్చిదిద్దారు. సార్వజనీనతకు ప్రాధాన్యమివ్వడంతో మహిళలు, అణగారిన వర్గాల భాగస్వామ్యానికి ఈ పథకం కింద భరోసా లభించింది. దీంతోపాటు క్రమంగా కృత్రిమ మేధ, మెకట్రానిక్స్ తదితర భవిష్యత్ రంగాల సంబంధిత శిక్షణను కూడా ఈ కార్యక్రమానికి జోడించారు. ●

# రెండు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం

# మెరుగైన అనుసంధానం, తగ్గనున్న దూరం

***మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జూన్ 11న సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ రెండు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వాటితో జార్ఖండ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఏడు జిల్లాలకు నేరుగా ప్రయోజనం కలగనుంది. వాటి మొత్తం వ్యయం రూ. 6,405 కోట్లు. ఈ రాష్ట్రాల అభివృద్ధిని ఇవి వేగవంతం చేస్తాయి. ఆ ప్రాంతాల్లో వాణిజ్యాభివృద్ధికి దోహదం చేయడంతోపాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి. కర్బనోద్గారాలను తగ్గించడమే కాకుండా విస్తృతంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తాయి...***

**నిర్ణయం: కోడర్మా-బర్కకానా మల్టీట్రాకింగ్ ప్రాజెక్టుకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇది రూ. 3,063 కోట్ల వ్యయంతో చేపట్టిన 133 కి.మీ ప్రాజెక్టు.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్టులో కొంత భాగం జార్ఖండ్‌లోని ప్రధాన బొగ్గు ఉత్పత్తి ప్రాంతం గుండా వెళుతుంది. అంతేకాకుండా ఇది పాట్నా, రాంచీ మధ్య అతి చిన్న, అత్యంత సమర్థమైన రైల్వే మార్గం. ఇది జార్ఖండ్‌లోని కోడర్మా, ఛాత్రా, హజారీబాఘ్, రామ్‌గఢ్ ప్రాంతాలను కలుపుతుంది. 938 గ్రామాలు,15 లక్షల మంది ప్రజలకు ఈ ప్రాజెక్టు ప్రయాణ సదుపాయయాలను మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్టులో 17 ప్రధాన వంతెనలు, 180 చిన్న వంతెనలు, 42 ఆర్‌ఓబీలు, 13 ఆర్‌యూబీలు ఉన్నాయి. అంతేకాకుండా 30.4 మిలియన్ టన్నుల సరుకు రవాణాను కూడా ఇది సులభతరం చేస్తుంది. ఇది ఏటా 163 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గిస్తుంది. ఇది 7 కోట్ల మొక్కలు నాటడంతో సమానం. దీని వల్ల 32 కోట్ల లీటర్ల డీజిల్ కూడా ఆదా అవుతుంది.

**నిర్ణయం: బళ్లారి- చిక్‌జాపూర్ రైల్వే లైన్ విస్తరణ (డబ్లింగ్)ను ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించింది. ఇది రూ. 3,342 కోట్ల వ్యయంతో చేపట్టిన 185 కిలోమీటర్ల పొడవైన రైల్వేలైన్.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్టు కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుండా వెళ్తుంది. మంగళూరు పోర్టును సికింద్రాబాద్‌తో కలిపే కీలకమైన రైల్వే మార్గమిది. ఈ ప్రాజెక్టులో 19 స్టేషన్లు, 29 ప్రధాన వంతెనలు, 230 చిన్న వంతెనలు, 21 ఆర్‌ఓబీలు, 85ఆర్‌యూబీలు ఉన్నాయి.



> రెండు ముఖ్య రైల్వే ప్రాజెక్టులను ఆమోదించాం. వివిధ రాష్ట్రాల గుండా వెళ్లే ఈ ప్రాజెక్టులు రవాణా సదుపాయాలు, వాణిజ్యాలను మెరుగుపడడంతోపాటు సుస్థిరతను కూడా ప్రోత్సహిస్తాయి.
>
> - నరేంద్ర మోదీ , ప్రధానమంత్రి

ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టు ముడి ఇనుము, కోకింగ్ బొగ్గు, తయారైన ఉక్కు, ఎరువులు, ఆహార ధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తుల తరలింపును సులభతరం చేస్తుంది. దీనితోపాటు 470 గ్రామాలు, 13 లక్షల మంది ప్రజలకు రవాణా సదుపాయాన్ని కూడా మెరుగుపరుస్తుంది. అదనంగా 18.9 మిలియన్ టన్నుల సరుకు రవాణాకు ఉపయోగపడడంతోపాటు ఏటా 101 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గిస్తుంది. ఇది 4 కోట్ల మొక్కలు నాటడంతో సమానం. ఈ ప్రాజెక్టు 20 కోట్ల లీటర్ల డీజిల్‌ను కూడా ఆదా చేస్తుంది.



# ...విపత్తులను ఐక్యంగా ఎదుర్కొందాం


*ప్రకృతి ఆగ్రహానికి గురవుతూ ఏటా లక్షలాది మంది నిరాశ్రయులవుతున్నారు. బలమైన విపత్తు నిరోధక మౌలిక సదుపాయాలు, ముందస్తు సన్నద్ధతలే ఈ భయానక విపత్తుల తీవ్రతను తగ్గించే మార్గాలు. 2019 వాతావరణ మార్పు సదస్సు సందర్భంగా, ప్రపంచ విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి (సీడీఆర్ఐ)ని ప్రారంభించడం ద్వారా ఈ దిశగా కీలకమైన ముందడుగు వేసింది. ఐరోపాలో నిర్వహించిన సదస్సులో తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా అంతర్జాతీయ సహకారం, సుస్థిరాభివృద్ధి, బలమైన విపత్తు నిర్వహణ మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం పిలుపునిచ్చారు.*

ఓ నివేదిక ప్రకారం, గత పదేళ్లలో 26 కోట్లకు పైగా ప్రజలు ప్రకృతి విపత్తుల కారణంగా నిరాశ్రయులయ్యారు. వరదలు, భూకంపాలు, తుపానుల వల్ల ఒక్క 2023లోనే ప్రపంచవ్యాప్తంగా 170 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లింది. ఈ నష్టాలను తగ్గించడం కోసం జూన్ 7న ఫ్రాన్స్‌లో 'తీర ప్రాంతాల కోసం సురక్షిత భవితను రూపొందించడం' అనే అంశంపై అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధామంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ భారత్, బంగ్లాదేశ్‌లలో ఏర్పడ్డ రెమాల్, కరీబియన్‌ను దెబ్బతీసినన బెరిల్, ఆగ్నేయాసియాలో విరుచుకుపడిన యాగీ, అమెరికాలో సంభవించిన హెలెన్, ఫిలిప్పీన్స్‌లో ఏర్పడ్డ ఉసాగి, ఆఫ్రికాలోని పలు ప్రాంతాలను వణికించిన చిడో తుపానులను ప్రస్తావించారు. ఈ విపత్తులు తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణమయ్యాయని ఆయన పేర్కొన్నారు. సమర్థమైన మౌలిక సదుపాయాలు, క్రియాశీలంగా విపత్తు నిర్వహణ ఆవశ్యకతను పునరుద్ఘాటించారు. 1999 నాటి పెనుతుపాను, 2004 సునామీ వంటి వినాశకరమైన విపత్తులను ఎదుర్కొన్న భారత అనుభవాలను గుర్తుచేసుకున్న ప్రధానమంత్రి.. వాటిని సమర్థంగా ఎదుర్కొని, దేశం పునర్నిర్మించుకున్న తీరును వివరించారు. విపత్తులు సంభవించే అవకాశాలున్న ప్రాంతాల్లో తుపాను సహాయక శిబిరాల నిర్మాణంతోపాటు 29 దేశాలకు ప్రయోజనం చేకూర్చేలా సునామీ హెచ్చరిక వ్యవస్థను నెలకొల్పేందుకు ఏ విధంగా దోహదపడిందో పేర్కొన్నారు.

విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి (సీడీఆర్ఐ) ఆధ్వర్యంలో 25 అభివృద్ధి చెందుతున్న ద్వీపదేశాల్లో జరుగుతున్న పనులను ప్రధానమంత్రి వివరించారు. అక్కడ గృహాలు, హాస్పిటళ్లు, పాఠశాలల నిర్మాణం, విద్యుత్ వ్యవస్థ, నీటి నిర్వహణ చర్యలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ఏర్పాటు వివరాలను పేర్కొన్నారు.

ఇందులో పసిఫిక్, హిందూ మహాసముద్ర, కరీబియన్






### విపత్తు ప్రమాద తీవ్రతను తగ్గించేలా భారత్ చేపట్టిన కార్యక్రమాలు

- షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో), బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (బిమ్‌స్టెక్), హిందూ మహా సముద్ర తీర సంస్థ (ఐవోఆర్ఏ) వంటి అనేక ప్రాంతీయ సంస్థల క్రియాశీల భాగస్వామ్యంతో విపత్తు ప్రమాద నిర్వహణపై ప్రాంతీయ సహకారాన్ని ప్రభుత్వం ప్రోత్సహించింది.
- భారత్ ఈ సంస్థలతో ఉమ్మడి విన్యాసాలను నిర్వహించింది. విపత్తు నిర్వహణలో అత్యుత్తమ విధానాలను పంచుకోవడానికీ తోడ్పాటునందించింది.
- ముందస్తు సునామీ హెచ్చరికల కేంద్రం (ఐటీఈడబ్ల్యూసీ) ద్వారా తీరప్రాంతాలకు ముప్పు, అలల ఎత్తును అంచనా వేయగల, అలాగే ముప్పు పొంచి ఉన్న నిర్మాణాలను కచ్చితంగా గుర్తించగల అయిదు దేశాల్లో ఒకటిగా భారత్‌ను 'ఐక్యరాజ్య సమితి విపత్తు తీవ్రత ఉపశమన కార్యాలయం (యూఎన్‌డీఆర్ఆర్)' గుర్తించింది.
- 'वसुधैव कुटुम्बकम'(వసుధైక కుటుంబం) స్ఫూర్తితో ప్రభుత్వం బాధిత దేశాలకు మానవతా సాయాన్ని, విపత్తు నిర్వహణ సాయాన్ని అందిస్తోంది. 2023 ఫిబ్రవరిలో వినాశకరమైన భూకంపంతో తీవ్రంగా ప్రభావితమైన టర్కీ, సిరియా దేశాలకు సహాయ సామగ్రితో ఎన్డీఆర్ఎఫ్, వైద్య బృందాలను పంపడం ద్వారా భారత్ తక్షణ సాయాన్ని అందించింది.



**భారత్ జీ20కి అధ్యక్షత వహించిన సమయంలో విపత్తు తీవ్రత ఉపశమనంపై ఓ కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేసింది. అది విపత్తు ముప్పును తగ్గించే దిశగా అయిదు ప్రాధాన్యతా అంశాలను గుర్తించింది.**

### బలమైన, సమర్థమైన ప్రపంచ భవిత దిశగా ప్రాధాన్యాలు:

- అంతర్జాతీయ ప్రాధాన్యాలపై మాట్లాడుతూ.. విపత్తులను ఎదుర్కొనేలా కోర్సులు, మాడ్యూళ్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ఉన్నత విద్యలో భాగం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
- అనేకదేశాలు విపత్తులను ఎదుర్కొని బలంగా తమనుతాము పునర్నిర్మించుకుంటున్నాయి. వారి అధ్యయనాలు, అత్యుత్తమ విధానాలతో ఓ అంతర్జాతీయ డిజిటల్ రిపోజిటరీని ఏర్పాటు చేయడం ప్రయోజనకరంగా ఉంటుంది.
- విపత్తులను ఎదుర్కోవడానికి మరిన్ని నిధులను సమకూర్చడం ఆవశ్యకం. మనం ఆచరణీయమైన కార్యక్రమాలను రూపొందించడంతోపాటు అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థికసాయం అందుబాటులో ఉండేలా చూడాలి.
- అభివృద్ధి చెందుతున్న చిన్న ద్వీప దేశాలను పెద్ద సముద్ర దేశాలుగా చూడాలి. విపత్తుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వాటిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.
- ముందస్తు హెచ్చరిక వ్యవస్థల బలోపేతం, వాటి మధ్య సమన్వయం అత్యావశ్యకం. సకాలంలో నిర్ణయం తీసుకోవడంతోపాటు క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా సమాచారాన్ని చేరవేయడంలో ఇది దోహదపడుతుంది.

ప్రాంతాల ప్రాతినిధ్యాన్ని ప్రధానమంత్రి అభినందించారు. ఆఫ్రికన్ యూనియన్ కూడా ఈ కూటమిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. బలమైన, సమర్థమైన భవితను నిర్మించుకోవాలని ప్రపంచ దేశాలకు సూచించారు. "ప్రతి సవాలునూ దీటుగా ఎదుర్కొనేలా బలమైన మౌలిక సదుపాయాలను ఏర్పరచుకుందాం. బలమైన, సమర్థమైన భవితను నిర్మించుకుందాం" అని పిలుపునిచ్చారు.

# ప్రాంతీయ రవాణా నుంచి ప్రపంచస్థాయికి...
# విమానయానరంగంలో భారత విశేష పురోగతి

***భారత విమానయాన రంగం ఇప్పుడు అత్యంత వేగంగా అభివృద్ధిని సాధిస్తోంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా భారత్ ఎదుగుతోంది. మునుపెన్నడూ ఎరుగని రీతిలో ప్రయాణికుల సంఖ్య పెరగడంతోపాటు విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాలు, ప్రాంతీయ రవాణా, ప్రైవేటు రంగ పెట్టుబడుల్లో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. దేశ పౌర విమానయాన వాణిజ్యంలో ముున్ముందు అపారమైన అవకాశాలున్నాయి. అంతర్జాతీయ వైమానిక రవాణా సంస్థ సమావేశం, వరల్డ్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సమ్మిట్ సందర్భంగా భారత్‌లోని ఆకర్షణీయమైన వ్యాపార అవకాశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివరించారు.***

జూన్ 2న ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన అంతర్జాతీయ వాయు రవాణా సంఘం (ఐఏటీఏ), ప్రపంచ విమానయాన రవాణా సదస్సు (డబ్ల్యూఏటీఎస్) 81వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా భారత్ అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అంతర్జాతీయ స్థాయి విమానయాన పరిశ్రమ నిపుణులు, ఈ రంగానికి చెందిన ఇతర ప్రతినిధులు, ప్రభుత్వాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దేశంలో చివరి వార్షిక సర్వసభ్య సమావేశం 42 ఏళ్ల కిందట 1983లో జరిగింది. ఒక్క ఉడాన్ పథకం కిందే 1.5 కోట్లకు పైగా ప్రయాణికులు తక్కువ ధరలకే విమాన ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారు. దేశ విమానయాన పరిశ్రమ నిరంతరం రెండంకెల వృద్ధి నమోదు చేస్తుండడానికి ఇదే కారణం.

చిన్న నగరాలను విమానయాన రంగం పరిధిలోకి తేవడంలో కేంద్ర ప్రభుత్వ 'ఉడాన్' పథకం ప్రధాన పాత్ర పోషించింది. గత దశాబ్ద కాలంలో దేశంలో విమానాశ్రయాలు, విమాన ప్రయాణికుల సంఖ్య వేగంగా పెరిగింది. వచ్చే అయిదేళ్లలో ఈ వృద్ధి మరింత







వేగవంతమవుతుందని అంచనా. వచ్చే అయిదేళ్లలో భారత్‌లో విమాన ప్రయాణికుల సంఖ్య 25 కోట్లు దాటుతుందని భావిస్తున్నారు. 2030 నాటికి దేశంలో ఏటా 50 కోట్ల మంది విమాన ప్రయాణాలు చేస్తారని ఓ అంచనా వెల్లడించింది. అనేక దేశాల మొత్తం జనాభా కన్నా కూడా ఈ సంఖ్య పెద్దది. ప్రయాణికులే కాదు.. పెద్ద మొత్తంలో వస్తువులు కూడా విమానాల ద్వారా రవాణా అవుతున్నాయి. ప్రస్తుతం ఏటా 35 లక్షల మెట్రిక్ టన్నుల వస్తువులను విమానాల్లో రవాణా చేస్తున్నారు. ఈ దశాబ్దం ముగిసేనాటికి, ఈ పరిమాణం కోటి మెట్రిక్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇది ఓ సంఖ్య మాత్రమే కాదనీ.. భారత్‌కు దేశంలోనే ఉన్న అపారమైన అవకాశాలకు నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వసిస్తున్నారు.

విమానయాన భద్రతకే దేశం ప్రథమ ప్రాధాన్యమిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఐసీఏవో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భారత్ నిబంధనలను రూపొందించింది. విమానయాన భద్రతను మెరుగుపరిచేలా భారత్ చేపట్టిన చర్యలను ఇటీవలి భద్రత ఆడిట్‌లో ఐసీఏవో గుర్తించింది. ఆసియా-పసిఫిక్ మంత్రుల స్థాయి సదస్సులో ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదాన్ని విమానయానంలో అంతర్జాతీయ స్థాయి అత్యున్నత ప్రమాణాల దిశగా భారత నిబద్ధతకు మరో నిదర్శనంగా పేర్కొనవచ్చు. అందరికీ అందుబాటులో, తక్కువ వ్యయంతో, భద్రతతో కూడిన విమానయాన భవితను నిర్మించాలని ఆ రంగంలో భాగస్వాములను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు.

**విమానాల నిర్వహణలో అంతర్జాతీయ కేంద్రంగా భారత్**

నిర్వహణ, మరమ్మతు, సమగ్ర పరిశీలన (ఎమ్ఆర్‌వో)లో భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి తెలిపారు. విమాన నిర్వహణలో అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగే దిశగా భారత్ ప్రయత్నాలను వేగవంతం చేస్తోందని వివరించారు. 2014లో భారత్‌లో 96 ఎంఆర్‌వో కేంద్రాలుండగా, అవిప్పుడు 154కు పెరిగాయని ఆయన పేర్కొన్నారు. 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, జీఎస్టీని తగ్గించడం, పన్ను హేతుద్ధీకరణ చర్యలు ఈ రంగానికి కొత్త ఊపునిచ్చాయి. విమానయాన రంగంలో దేశ అభివృద్ధి వ్యూహాలను వివరిస్తూ, 2030 నాటికి 4 బిలియన్ డాలర్ల ఎంఆర్‌వో కేంద్రాలను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

## త్వరలో 2,000కు పైగా కొత్త విమానాలు

అభివృద్ధి చెందిన భారత్‌గా నిలవాలన్న లక్ష్యాన్ని, దేశ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. ఫలితంగా, 2014లో దేశంలో 74 విమానాశ్రయాలుండగా ఇప్పుడు వాటి సంఖ్య 162కి పెరిగింది. ఇటీవలే భారత విమానయాన సంస్థలు 2,000కు పైగా కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్లివ్వడాన్ని బట్టీ దేశ విమానయాన పరిశ్రమ ఎంత వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తోందో చెప్పవచ్చు. విమానయాన పరిశ్రమలో ఈ పరివర్తన.. భౌగోళిక హద్దులను అధిగమించడంలోనే కాకుండా, సుస్థిర, పర్యావరణ హిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో అందరికీ సమానంగా అవకాశాలను కల్పిస్తోంది. భారత విమానాశ్రయాల్లో ప్రయాణికులకు సంబంధించి ప్రస్తుత వార్షిక నిర్వహణ సామర్థ్యం 50 కోట్లు.

“

**నేడు భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్. మన ఉడాన్ పథకం విజయం భారత పౌర విమానయాన చరిత్రలో ఓ సువర్ణాధ్యాయం.**

– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**15 శాతానికి పైగా మహిళా పైలట్లు**

సమ్మిళితత్వ విధానం భారత విమానయాన రంగాన్ని బలోపేతం చేసింది. దేశంలోని 15 శాతానికి పైగా పైలట్లు మహిళలే. అంతర్జాతీయ సగటు కన్నా ఇది మూడు రెట్లు ఎక్కువ. క్యాబిన్ సిబ్బందిలో ప్రపంచవ్యాప్తంగా మహిళల సగటు 70 శాతం ఉండగా, భారత్‌లో ఇది 86 శాతంగా ఉంది. భారత ఎంఆర్‌వో రంగంలో మహిళా ఇంజినీర్ల సంఖ్య అంతర్జాతీయ సగటును మించిపోయింది. ఈ రంగంలో పెరుగుతున్న మహిళల భాగస్వామ్యానికి ఇది నిదర్శనం.●

రాష్ట్రపతి భవన్

# మధుబని కళాకారులకు ఆతిథ్యం



***మధుబని కళ రాస్, కోహ్బర్, అష్టదళ వంటి సాంప్రదాయక కళారూపాలకే పరిమితం కాకుండా, సమకాలీన ఘటనలపైన చిత్రాలతో దేశంలోనూ ప్రపంచవ్యాప్తంగానూ విశిష్ట గుర్తింపును సొంతం చేసుకుంటోంది. బీహార్‌కు చెందిన మధుబని కళా నిపుణులు, మధ్యప్రదేశ్‌కు చెందిన గోండు కళా నిపుణులు రాష్ట్రపతి భవన్‌లో వారంపాటు నిర్వహించిన 'ఆర్టిస్ట్ ఇన్ రెసిడెన్స్ - కళా ఉత్సవ్' కార్యక్రమంలో తమ కళను ప్రదర్శించారు. మే 26న ఈ చిత్రలేఖనాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీక్షించి, కళాకారులతో మాట్లాడారు. సాంప్రదాయక కళారూపమైన ఈ సృజనాత్మక చిత్రలేఖన ప్రదర్శన సందర్భంగా వారిని అభినందించారు.***

ఈ కళా ఉత్సవంలో మధుబని, గోండు చిత్రలేఖన కళాకారుల బృందం దేశ సాంప్రదాయక కళారూపాలను మౌలిక రూపంలో ప్రదర్శించింది. తరతరాలుగా వివిధ కళారూపాలను కాపాడుకుంటూ వస్తున్న దేశంలోని జానపద, గిరిజన, సాంప్రదాయక కళాకారులకు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే ఈ కళా ఉత్సవ్ ఓ వేదికను అందిస్తుంది. ఆర్టిస్ట్ ఇన్ రెసిడెన్స్ కార్యక్రమంలో భాగంగా మధ్యప్రదేశ్‌కు చెందిన గోండు, బీహార్‌కు చెందిన మధుబని చిత్రలేఖన కళాకారులు మే 20 నుంచి 27 వరకు రాష్ట్రపతి భవన్‌లో బస చేశారు.

**గోండు కళాకారుల బృందంలో దుర్గాబాయి వ్యామ్, సుభాష్ వ్యామ్**

గోండు కళాకారుల బృందంలో దుర్గాబాయి వ్యామ్, సుభాష్ వ్యామ్, నంకుసియా శ్యామ్, రామ్ సింగ్ ఉర్వేతి, దిలీప్ శ్యామ్, చంపకాలి, హీరా మాన్ ఉర్వేతి, జపనీ శ్యామ్ ధుర్వే ఉన్నారు.



**మధుబని కళాకారులను కలిసిన రాష్ట్రపతి**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మధుబని కళాకారులు శాంతీ దేవి, అంబికా దేవి, మనీషా ఝా, ప్రీతి కర్ణ, రంజన్ పాశ్వాన్, ఊర్మిళా దేవి, శ్రవణ్ పాశ్వాన్, కుమారి నళినీ షా, మోతీ కర్ణ్‌ను కలిసి మాట్లాడారు. భవిష్యత్ ప్రయత్నాల దిశగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కళాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.



PMO India
@PMOIndia

The Chenab and Anji Bridges will serve as gateways to prosperity for Jammu and Kashmir.







Rajnath Singh
@rajnathsingh

भारत आज सिर्फ़ सीमाओं की रक्षा नहीं कर रहा, बल्कि एक ऐसी व्यवस्था खड़ी कर रहा है, जो हमें सामरिक, आर्थिक और तकनीकी दृष्टि से मजबूत बना रही है।

पहले हम रक्षा उपकरणों के लिए पूरी तरह से विदेशों पर निर्भर थे, लेकिन आज भारत डिफेंस के मामले में बड़ी तेज़ी से 'आत्मनिर्भर' बन रहा है।



Amit Shah
@AmitShah

#11YearsOfSeva राष्ट्रीय सुरक्षा की दिशा में भी मील का पत्थर सिद्ध हुए हैं। नक्सलवाद अपनी अंतिम साँसे गिन रहा है, जम्मू-कश्मीर और पूर्वोत्तर में शांति की स्थापना हुई है, भारत अब आतंकवादी हमलों का जवाब आतंकियों के घर में घुस कर देता है। यह मोदी सरकार में भारत की बदलती तस्वीर को दर्शाता है।

मोदी 3.0 में नया भारत रिफॉर्म, परफॉर्म और ट्रांसफॉर्म की शक्ति से विकसित और आत्मनिर्भरता की ओर तेजी से आगे बढ़ रहा है। देशवासियों के जीवन में सकारात्मक परिवर्तन लाकर हर क्षेत्र में नंबर 1 भारत बनाने की यह यात्रा ऐसे ही जारी रहेगी।



Nitin Gadkari
@nitin_gadkari

Under the visionary leadership of PM Shri @narendramodi Ji, India has witnessed a historic transformation in infrastructure. In just 11 years, 18,926 km of roads were built under Bharatmala, and National Highway 🛣️ length rose by 60%—from 91,287 km in 2014 to 1,46,204 km in 2024. With ₹46,000 Cr invested in 35 multimodal logistics parks 🏬, logistics is being revolutionized.

#11YearsOfInfraRevolution



Piyush Goyal
@PiyushGoyal

भारत की Digital क्रांति!

2014 से पहले जहां भारत के विकास को रोकने की मंशा रखने वाले कुछ लोग इस बात का मजाक उड़ाते थे वहीं प्रधानमंत्री @NarendraModi जी की दृढ़ इच्छाशक्ति एवं पुरजोर प्रयासों से यह आज दुनिया के समक्ष सर्वोत्तम उदाहरण प्रस्तुत कर रहा है।

इन 11 वर्षों ने यह सिद्ध कर दिखाया कि भारत अब किसी के रोके, रुकने वाला नहीं है।

#11YearsOfDigitalIndia



Dharmendra Pradhan
@dpradhanbjp

पिछले 11 वर्षों में भारत में एक ऐतिहासिक डिजिटल क्रांति ने आकार लिया है। प्रधानमंत्री श्री @narendramodi जी की दूरदर्शी सोच ने तकनीक को सिर्फ एक सुविधा नहीं, बल्कि करोड़ों देशवासियों के जीवन में उम्मीद और अवसर के रूप में स्थापित किया है।

DBT, UPI, BharatNet, UMANG, DigiLocker, AI for India— ये केवल उपक्रम नहीं, बल्कि उस सशक्त राष्ट्र की गाथा है, जो तकनीक को जनसेवा और जनसशक्तिकरण का सबसे बड़ा माध्यम बना चुका है।

#11YearsOfDigitalIndia

## NDA govt has delivered significant changes in 11 yrs, will do more: PM

TIMES NEWS NETWORK

New Delhi: Prime Minister Narendra Modi Monday marked the milestone of him completing 11 years in office, saying the NDA govt, in its three terms, had delivered significant changes, and promising to do more in the rest of his current tenure.

"We are proud of our collective success but at the same time, we look ahead with hope, confidence and a renewed resolve to build a Viksit Bharat," he posted on X.

Modi shared a series of hashtags and social media links, which — while focusing on his govt's initiatives — also represented a pitch for OBCs, tribals, Dalits and women.

A link shared by him noted that 60% of Union ministers were from the SC, ST and OBC categories, a message aimed at burnishing the social justice credentials of his govt amid attempts by opposition parties to paint it as working against their interests. This is the highest representation of these groups in the Union Council of Ministers, it added.

He also said that the NDA govt had redefined the concept of "women-led development".



"Guided by the principle of 'Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas', NDA govt has delivered pathbreaking changes with speed, scale and sensitivity.

—PM Modi on X

▶Related report, P 22

## Proud of outreach on terror: PM after meeting MP delegations

7 teams, comprising MPs from across political spectrum, sent to 33 countries starting May 21





RAJESH KUMAR THAKUR @ New Delhi

PM Narendra Modi on Tuesday met members of the seven multi-party delegations that travelled to over 30 countries in an outreach programme to highlight India's strong stance against terrorism following Operation Sindoor.

The meetings took place at the Prime Minister's residence a day after the NDA government completed 11 consecutive years in power at the Centre. Modi received feedback on the delegations' visits, aimed at exposing Pakistan-sponsored terrorism following the April 22 Pahalgam massacre.

"Met members of the various delegations who represented India in different countries and elaborated on India's commitment to peace and the need to eradicate the menace of terrorism. We are all proud of the manner in which they put forward India's voice," Modi said on X.

The seven multi-party delegations, comprising MPs from across the political spectrum, former ministers, and diplomats, were dispatched to 33 countries starting May 21.

BJP's Ravi Shankar Prasad and Baijyant 'Jay' Panda, Congress' Shashi Tharoor, JD(U)'s Sanjay Jha, Shiv Sena's Shrikant Shinde, DMK's Kanimozhi, and NCP (SP)'s Supriya Sule led the seven delegations to convey India's policy on zero tolerance for terrorism.

Modi was briefed by them about their engagements abroad. The discussions also featured light-hearted moments, particularly during his interactions with Ghulam Nabi Azad and Tharoor.

During their visits, the delegations reaffirmed the nation's commitment to global peace. "The Modi government dispatched these multi-party delegations as a show of national unity in the fight against terrorism," an official said. Leaders such as Tharoor and Asaduddin Owaisi of AIMIM stood out with their powerful speeches condemning terrorism.

Almost all members of the delegations, while visiting the capitals of their assigned countries, forcefully criticised Pakistan and highlighted its role in fostering terrorism against India and other nations. They also informed the international community about Pakistan's link to the Pahalgam terror attack, and the subsequent Operation Sindoor carried out by Indian armed forces.

**Light-hearted moments during Modi briefing**

PM Modi was briefed by the MPs about their engagements abroad, with the discussions being featured light-hearted moments, particularly during his interactions with Ghulam Nabi Azad and Shashi Tharoor. Of the seven multi-party delegations, four were led by MPs from the ruling NDA alliance, including representatives from the JD(U) and the Shiv Sena (Shinde), while the remaining three were headed by opposition MPs.



PM Narendra Modi interacts with members of the delegations who travelled to more than 30 countries to expose Pakistan's support to cross-border terrorism | EXPRESS

## Infra revolution boosting 'ease of living', says PM

ARCHIS MOHAN
New Delhi, 11 June

The Union government and Bharatiya Janata Party (BJP)-ruled state governments on Wednesday continued to highlight the achievements of the 11 years of the Narendra Modi-led National Democratic Alliance (NDA) dispensation, with the Prime Minister posting on social media details of the "infrastructure revolution" during this period.

"It's been 11 years of infrastructure revolution with outstanding infrastructure being added that has enhanced India's growth trajectory," Modi said on X.

From railways to highways, ports to airports, India's rapidly expanding infrastructure network is boosting "Ease of Living" and enhancing prosperity, he said.

In another post, Modi said: "India's push for next-gen infrastructure is powered by sustainability and long-term vision." It is laying the foundations of a self-reliant India, he said.

In a document prepared by the newly launched Press Information Bureau (PIB) Research, the government also pointed to the efficacy of the Pragati (pro-active governance and timely implementation) platform, which was put in place 10 years ago, in fast-tracking of infrastructure projects.



Push for next-gen infrastructure is powered by sustainability and long-term vision, said PM Narendra Modi

ity, such as the threat of Naxalism. In Raipur, Chhattisgarh Chief Minister Vishnu Deo Sai said the PM's target of uprooting Naxalism by March next year is being fulfilled.

In Chhattisgarh, 425 Maoists have been neutralised, 1,443 arrested, 1,388 others have surrendered in the last one-and-a-half years, Sai said. "Our security forces

## PM HIGHLIGHTS TRANSFORMATIVE PROGRESS IN DEFENCE SECTOR

HT Correspondent
letters@hindustantimes.com

NEW DELHI: Prime Minister Narendra Modi said on Tuesday that the defence sector has undergone significant changes during the 11 years of the National Democratic Alliance (NDA) government, with a clear focus on modernisation and becoming self reliant when it comes to defence production.

"The last 11 years have marked significant changes in our defence sector, with a clear focus on both modernisation and becoming self reliant when it comes to defence production. It is gladdening to see how the people of India have come together with the resolve of making India stronger! #11YearsOfRakshaShakti," Modi said in a post on X.

Modi's remarks comes close on the heels of India's military strikes in Pakistan and Pakistan-occupied Kashmir (PoK) on May 7 under Operation Sindoor — the country's direct response over the April 22 Pahalgam terror attack that claimed 26 lives.

According to MyGovIndia's X post that Modi responded to, India's defence exports soared from ₹1,940 crore in 2014-15 to ₹23,622 in 2024-25. It also said that India unveiled its first indigenous aircraft carrier during the Bharatiya Janata Party (BJP)-led NDA government at the Centre.

"In just 11 years under PM @narendramodi's visionary leadership, India has revolutionized its defence capabili-

## CCEA clears railway projects of ₹6,405 crore in three States

**POSITIVE IMPACT.** They will enhance links for 1,400 villages in Jharkhand, Karnataka, AP

Our Bureau
New Delhi

The Cabinet Committee on Economic Affairs (CCEA), chaired by Prime Minister Narendra Modi, on Wednesday, approved two Railway projects worth over ₹6,400 crore. The projects include Koderma–Barkakana Doubling (133 km), a section of which passes through the coal producing areas of Jharkhand. Further, it serves



**BETTER CONNECTIVITY.** The projects include Koderma-Barkakana Doubling (133 km), a section of which passes through the coal producing areas of Jharkhand IMRAN NISSAR

Broadcasting, the increased line capacity will signific-

Andhra Pradesh, will increase the existing network

"The capacity augmentation works will result in addi-

## PM has put country on path of long-term growth, says Vaishnaw

JATIN ANAND
NEW DELHI, JUNE 11

THE BJP on Wednesday highlighted the "transformation in the lives of an average Indian citizen" as well as the strides in both the country's economy and its standing in the global order in the last 11 years of the Narendra Modi-led NDA government at the Centre.

Union Minister Ashwani Vaishnaw gave a presentation on the 11 years of "*seva* (service)", "sushashan (good governance)" and "*gareeb kalyan* (welfare of the poor)" under PM Modi's leadership. He said "humongous tasks" had been fulfilled under the Prime Minister's leadership to put the country on the path of "long-term growth".

Union Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, BJP national president Jagat Prakash Nadda, Finance Minister Nirmala Sitharaman, Road Transport and Highways Minister Nitin Gadkari besides national spokespersons and senior party leaders attended the event organised at Bharat Mandapam in the presence of senior editors and journalists from the print media.

The presentation focussed on statistics related to 12 "big picture" achievements in each sector ranging from the welfare of the poor and the marginalised to the welfare of farmers and women's empowerment, ease of living for the middle class, infrastructure development, affordable healthcare and enhancement of India's per capita income from a little over ₹86,000 to ₹2 lakh, among others.

In addition to this, the Union Minister also sought to underscore the changes in the very "vision" of governance undertaken by PM Modi since taking over in 2014 with the welfare of both the nation and its citizens at their core.

"Earlier, there was competition among districts when it came to being declared 'backward', but PM Modi's vision is different; these became not backward but aspirational districts... Under his government, the economy of the very country which enslaved us for 150 years has been surpassed... 'Defence agents', once common in Delhi's corridors, are now a thing of the past," Vaishnaw said.

"Instead of breaking the back of Naxalism, earlier governments used to only acknowledge its presence across what was called the 'Red Corridor'.... Article 370 was treated as a given, something that nothing could be done about, but not any more.... No other Prime Minister before him made an announcement as crucial to the welfare of our girl children as the provision of sanitary pads at ₹1, (a promise) made from the Red Fort," he said.

Vaishnaw also underlined India's stature as a global leader when it came to the indigenous Unified Payments Interface (UPI), through which digital transactions of an estimated ₹214 lakh crore had been done till January during the 2024-25.

**BJP LISTS WORK OF LAST 11 YEARS**

**INFRASTRUCTURE**
86 new airports built, 88 destinations connected under UDAN scheme
- Metro network expanded from 248 km (2014) to 1,013 km (2025)

**WOMEN'S EMPOWERMENT**
10 crore women mobilised in over 90 lakh SHGs
- Over 10.33 crore smoke-free kitchens under Ujjwala Yojana

**EASE OF LIVING**
- Reduction in interest rates and credit-linked subsidy scheme under PM Awas Yojana



Union Minister Ashwini Vaishnaw during a cabinet briefing in New Delhi on Wednesday. Anil Sharma

**HEALTHCARE**
23 AIIMS, 2,045 medical colleges opened; 780 allopathy, 323 dental and 942 AYUSH Institutions
- Over 1.76 lakh Ayushman Arogya Mandirs saw over 377 crore visits

**INCLUSIVE GROWTH**
- PM Garib Kalyan Anna Yojana extended, 5 kg of free foodgrains provided per person per month to over 81 crore beneficiaries
- Har Ghar Jal Yojana: Tap water connections in over 15 crore households
- Over 10.33 crore LPG connections under Ujjwala Yojana
- 12 crore toilets under Swachh Bharat Mission

**FARMERS WELFARE**
- Over 1.8 lakh Kisan Samriddhi Kendras
- PM-Kisan provides ₹6,000 every year as direct income support to farmers



**జాతీయ వైద్యుల దినోత్సవం - జూలై 1**

### అంకితభావం, నైపుణ్యం

# అవిశ్రాంత నిబద్ధతకు వందనం

*వైద్యులను దైవస్వరూపులంటారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో కొట్టుమిట్టాడుతున్నా, ఆత్మీయులను కోల్పోతామేమోనని భీతావహులవుతున్నా... వైద్యులు దేవదూతలుగా మారి జీవనగతిని మార్చేస్తారు. రోగి సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యమిస్తూ అంకితభావంతో పనిచేస్తారు. మన కోసం, మన ఆత్మీయుల కోసం నిరంతరం కృషిచేస్తున్న వారికి.. వైద్యుల దినోత్సవం సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. స్వతంత్ర భారతదేశంలో వైద్య వృత్తికి మార్గదర్శకులలో ఒకరు, అత్యుత్తమ వైద్యుడు డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి నేడు...*



"వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు. ఇది మన ఆరోగ్య రక్షక ధీరుల అద్భుతమైన నిబద్ధత, కారుణ్య భావాలను గౌరవించుకునే రోజు. అద్భుతమైన నైపుణ్యంతో సవాళ్లతో కూడిన సంక్లిష్టతలనూ వారు అధిగమించగలరు. దేశంలో ఆరోగ్యపరంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, వైద్యులు విస్తృతంగా గౌరవాన్ని పొందేలా చూడటానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది." - నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI No. : DELTEL/2020/78829 July 1-15, 2025

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2023-25, WPP NO U(S)-94/2023-25, posting at BPC, Market Road, New Delhi-110001 on 26-30 advance Fortnightly (Publishing Date June 18, 2025, Pages - 44)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General,
Press Information Bureau, New Delhi

**PUBLISHED & PRINTED BY:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003

Printed at
Kaveri Print Process Pvt. Ltd.
A-104 Sector-65,
Noida-201301 U.P.

Telugu
Vol-6 Issue 1